ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 28 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 130 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మరోమారు పెరిగిన గోదావరి వరద

భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక



# అవినీతికి పరాకాష్టగా కేసీఆర్ పాలన

- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీత
- అబద్దాలతో సభను ఇంకా తప్పదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై27(అక్షరం న్యూస్):**
అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్‌ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డుల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన



# భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

- ఆదాయాం చూపకుండా కేటాయింపులు
- ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు
- అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ
- బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జూలై27(అక్షరం న్యూస్):**
మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు.ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్‌ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు

- బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం
- తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం
- ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్
- నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్ప
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,జూలై27(అక్షరం న్యూస్):**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది.

## హైదరాబాద్‌లో వేర్వేరు చోట్ల డ్రగ్స్ స్వాధీనం

### పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,జూలై27(అక్షరం న్యూస్):**
భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి అస్సలు వదిలిపెట్టడం లేదు. పోలీసులు, నాట్కోటిక్ బ్యూరో అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా డ్రగ్స్ సరఫరా నిర్మూలన జరగడం లేదు. రోజుల వ్యవధిలోనే డ్రగ్స్ పట్టుపడుతున్న సంఘటనలు ఒకదాని తర్వాత ఒకటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో పోలీసులు వలపన్ని పట్టుకుంటున్నారు. అయినా క్రయవిక్రయాలు, వినియోగం జరుగుతూనే ఉంది. రెండ్రోజుల వ్యవధిలోనే పోలీసులను పలువురిని అరెస్టు చేసి మత్తుపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో శనివారం రోజున100గ్రాముల డ్రగ్స్‌ను సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబయికి చెందిన యువకుడితోపాటు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. లక్ష్మీగూడ

## కాశ్మీర్లో మరో ఘోర ప్రమాదం

### అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం

### 8మంది ప్రయాణికుల దుర్మరణం

శ్రీనగర్,జూలై27: జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

### ఏదైనా జరిగితే వారిదే బాధ్యత

### బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్,జూలై27(అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టుపై గత కొన్నిరోజులుగా బీఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (ఓతినితిబబి।స ఢిల్లీ వెళ్లి అక్కడ వరుస సమీక్షలు, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు.

# పల్లె దవాఖాన-అమ్మతోడు వైద్యం లేదు ఏ కోసనా...

**పల్లె దవాఖానలో కానరాని డాక్టర్లు**
**సీజనల్ వ్యాధులతో గోస పడుతున్న పల్లె ప్రజలు...**
**దగ్గు, జలుబు, జ్వరం, గ్యాస్ట్రిక్ టాబ్లెట్స్ లేక ఖాళీగా దర్శనమిస్తున్న పల్లె దవాఖాన...**
**ఏజెన్సీ అలవెన్సు పొందుతూ రాకపోకలు సాగిస్తున్న కొంతమంది వైద్యులు...**
**పల్లె దవాఖానలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి...**





**మహబూబాబాద్ /గార్ల /జులై 27/అక్షరం న్యూస్...**
ప్రతిష్ఠాత్మకంగా పల్లె ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం లక్షల నిధుల వెచ్చించి సుందరమైన సువిశాలమైన అన్నీ వసతులతో కూడిన పల్లె దవాఖానలను కట్టించి,సరిపడ సిబ్బందిని నియమించి,జీతాలు,పనిముట్లు,వైద్య సామాగ్రి,మందులు,మెయింటనెన్సు అలవెన్సులు ఇచ్చి ప్రజలకు కనీస ఆరోగ్య అవసరాలు తీర్చజూస్తుంటే స్థానిక గార్ల మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానతో మాత్రం తమకు ఏమాత్రం ప్రయోజనం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ సేవే మా లక్ష్యమని-మేమున్నాము,మీరు ధైర్యంగా వచ్చి వైద్యం చేయించుకొమ్మని ప్రజలకేనాడు నమ్మకం కల్గించిన పాపాన ఇక్కడి సిబ్బంది పోలేదంటున్నారు. ఈ దవాఖానలో పనిచేస్తున్న సిబ్బంది ఇక్కడ నియామకమైనప్పటి నుండి నేటికీ స్థానికంగా నివాసముండక, అందుబాటులో అసలుండక,ఖమ్మం నుండి నిత్యం రాకపోకలు చేస్తుంటారు. విచిత్రమైన విషయం ఏమిటంటే గత ఒక సంవత్సరం కాలంగా ఈ పల్లె దవాఖానలో వైద్యుడు లేరు. గ్రామంలో విషజ్వరాలు,డెంగీ కేసులు పెరిగాయని గ్రామస్థులు ఆందోళన చేపట్టి,డియం. అండ్ హెచ్ వో దృష్టికి తీసుకెళ్లి మెడికల్ క్యాంపులనేర్పాటు చేసినపుడు మాత్రమే కొంత మంది వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కనపడి,మిగతా వేళల్లా అపరిచితమే అన్నట్టుంది. వేలకు వేల జీతాలు తీసుకుంటూ,ఏజన్సీ పల్లె ప్రజల అనారోగ్యాలను బేఖాతరు చేస్తూ వైద్య వృత్తికే కళంకం చేస్తున్నారని ప్రజలు నిర్భయంగా మాట్లాడుకుంటున్నారు. ఏదో ఒక సమయంలో హెల్మెట్ల ధరించక వచ్చి,రిజిష్టరులో సంతకాలు చేసుకుని వెళుతున్నా,గిరిజన ప్రజలింకా చోద్యం చూస్తూనే ఉన్నారు.ఆస్పత్రి చుట్టూ పిచ్చి మొక్కలు,సిరంజీలు,వైద్య వేస్టులు, కుళాయి లేని నల్లా కనెక్షను, అద్దాలు పగిలిన కిటికీలు,నీటితో నిండే నిరంతర మురికి గుంటలతో పరిసరమంతా మురికిమయమైనా ఈ సిబ్బందికి మాత్రం పట్టదు. కురుస్తున్న వర్షాలకు పల్లెలో ఇంటికో ముగ్గురు చొప్పున విషజ్వరాల బారినపడి గార్ల, మహబూబాబాద్, ఖమ్మం వంటి పట్టణాలకు గిరిజనులు దారులు కడుతున్నారు. ఇంత జరుగుతున్నా పల్లె దవాఖాన తెరిచినా దాఖలాలు లేవు, ఎంత నిర్లక్ష్యం అంటే తమకెవరు ఏమి చేయలేరనే ధీమాతో మొక్కుబడిగా సేవలందిస్తున్నారు. ప్రయివేట్ వైద్యం తో ప్రజలు ఆర్థికభారంతో సతమతమవుతున్నారు. సూదిమందుకి గానీ మందుబిళ్ళకి గానీ ఆసరా లేక,ఏనాడూ తిమోఫాస్ వంటి దోమల మందులు పిచికారీ చేయక,దోమతెరల పంపిణీ చేయక,ఫ్రైడే-డ్రైడేలు,శానిటేషన్ నిర్వహించక,పేదలకు నెలవారీ బి.పి,షుగరు మాత్రలు ఇవ్వక,రోగాల నివారణపై ప్రజల చైతన్యపర్చని ఈ దవాఖాన గానీ,ఈ సిబ్బంది గానీ మాకెందుకని పల్లె ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేనికీకొరగానిదానిగా ఆస్పత్రిని మార్చి,కర్తవ్యాన్ని మర్చిన ఈ సిబ్బంది మాకొద్దని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఇక్కడి సిబ్బంది పనితీరుపై ప్రజాక్షేత్రంలో సమగ్ర విచారణ జరిపి,వారు ఏమాత్రం పనిచేయక తీసుకున్న జీతాలను,ప్రభుత్వం రికవరీ చేసి,తగు శాఖాపరమైన చర్యలు తీసుకుని,వారిని స్థానచలనం కలిగించాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**-ఆర్.జి-3 సేవా అధ్యక్షురాలు**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:**
సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో నిరుద్యోగ మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకర రావు అన్నారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ, జూలపల్లి, రత్నాపూర్, కల్వచర్ల, లాద్నాపూర్ గ్రామాలలో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్స్ తయారీ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కమ్యూనిటీ హాల్ నందు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షలను రామగుండం-3 సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ విభాగాలలో నిర్వహించిన ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకుండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. అంతేకాకుండా కొంతమంది ఒక యూనిట్ గా ఏర్పడి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారుచేసి ఆర్థికంగా బలపడాలన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఎన్నో నైపుణాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి నరేష్, సేవా కార్యదర్శి కె.మల్లీశ్వరి తో పాటు పర్సనల్ విభాగం సిబ్బంది లక్ష్మణ్, రాయమల్లు, సుధాకర్, ఇతర సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను కాపాడాలి

**-జిల్లాలో 27 లక్షల మొక్కల పెంపకం**
**-డీ.ఆర్.డీ. ఓ రవీందర్ రాథోడ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లాలో ఈ వర్షాకాలంలో 27 లక్షల మొక్కల పెంపకం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీఆర్డీఓ) రవీందర్ రాథోడ్ అన్నారు. శనివారం పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని కల్వచెర్ల ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరుపక్కల నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో మొక్కల పెంపకం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామపంచాయతీలలో ఎవెన్యూ, కమ్యూనిటీ, హార్టికల్చర్ ఇతర మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇప్పటికే 80శాతం మొక్కలు పెట్టడం జరిగిందన్నారు. ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ఆయా మండల, గ్రామ అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించిందని, దీనిలో భాగంగా వన మహోత్సవం నిర్వహిస్తుందని తెలిపారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పన్నారు. రోడ్ల పక్కన ఎవెన్యూ ప్లాంటేషన్ పర్యవేక్షణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి మొక్క చుట్టూ కంచేతో మంచిగా నాటాలని కోరారు. పశువులు మేయకుండా కంచె ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద మొక్కలను మాత్రమే నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీ. శైలాజ రాణి, ఎవెన్యూ ప్లాంటేషన్ అధికారులు గట్టయ్య, మధుకర్,కోటేష్, ఇంచార్జి ఏపీఓ రాసపల్లి లక్షణ్, టెక్నికల్ అసిస్టెంట్లు మల్క అఖిల, లింగాల.సుప్రియ,సి.ఓ కొండ.సత్యం,ఫీల్డ్ అస్సిటెంట్ పేరవేన. కొమురయ్య పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులకు సన్మానం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్::**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసి కూనారంకు బదిలీ అయిన పెండ్లి రమ్యను, ముత్తారం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన గంగుల సంతోష్ ను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ సర్పంచ్ కెక్కెర్ల శ్రీనివాసు లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ అధ్యక్షురాలు కెక్కెర్ల స్వరూప,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ తోగారు పాపమ్మ పాల్గొన్నారు.



## దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందించాలి

**లేనియెడల విద్యార్థులతో పెద్దఎత్తున ఉద్యమిస్తాం**
**పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**



**మహబూబాబాద్ /గార్ల /జులై 27/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా లో మండల తహసీల్దార్ కు రెవెన్యూ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆలస్యం చేయకుండా త్వరగా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మానుకోట తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించే మహిళా అధికారి ధ్రువీకరణ పత్రాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహారిస్తూ దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలు రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కళాశాలలో, వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు వచ్చిన విద్యార్థులకు కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసర పడతాయని, కళాశాలలో, పాఠశాలలో చేరుతున్న విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ఆలస్యం అయితే సీట్లు పొందుటకు అవకాశం లేకుండా పోతుందని,తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వెంటనే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, హేమంత్, అఖిల్, ప్రణయ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో ఆషాఢ మాస బోనాల సంబురాలు..

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:**
స్థానిక రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అషాడ మాస బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు విద్యార్థులు పోతురాజు వేషాలలో వచ్చి కార్యక్రమమునకు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో బోనాలతో హాజరైనారు. శనివారం భారత రత్న, భారత క్షిపణి పితామహుడు ఏ పీ జె అబ్దుల్ కలామ్ 9వ వర్ధంతి కారణంగా ఆయన ఫోటో కి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రత్న ఏ పీ జె అబ్దుల్ కలామ్ గురించి, వారు మన దేశానికి చేసిన కృషి ని గురించి వివరించారు. ఆయన మీలాంటి ఎందరో విద్యార్థిని, విద్యార్థులకు ఆదర్శ ప్రాయం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ లు అందజేత



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:
మంథని మున్సిపల్ పరిధిలో వర్షాల కారణంగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్ల వారికీ, ఇంటిలోకి నీరు చేరి ఇబ్బంది పడేవారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో జిల్లా అధ్యక్షులు, చైర్మన్ కావేటి రాజగోపాల్ ల ఆదేశాల మేరకు శనివారం నిరుపేదలకు తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ ఇవ్వడం జరిగింది . మంథని మున్సిపల్ పరిది లోని కుంట సమ్మక్క, సందీప్, సుధాకర్, లచయ్య, సుగుణ లకు యివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తుము రవీందర్, మంథని కాంస్టెన్సీ అద్యక్షులు మెడగోని వెంకటేష్, పోతరవేని క్రాంతి కుమార్, రాపర్తి అఖిల్, బిట్టు, సబ్బని సమ్మయ్య లు తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న తహసిల్దార్ కార్యాలయం.. నూతన భవనాన్ని మంజూరు చేయండి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 27 అక్షరం న్యూస్:**
అదో మండల రెవెన్యూ కార్యాలయం . విలువైన భూక్రయవిక్రయాలకు తలమానికం. కానీ అక్కడ విధులు నిర్వహించాలంటే సిబ్బందికి భయంతో కాలం వెల్లదియాల్సి వస్తోంది. ఎప్పుడు ఏమవుతుందోననే ఆందోళనతో నెట్టుకురావాల్సి వస్తోంది.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ భవనం గత 30 సంవత్సరాల కింద నిర్మించ బడడంతో అది పూర్తిగా శిథిలమై కూలిపోయే స్థితిలో ఉంది అదేవిధంగా ఎప్పుడు వర్షాలు కురిసిన దానిలోనికి ఊట నీళ్లు చేరి కురుస్తూ ఆఫీస్ సిబ్బందికి గాని తహసిల్దార్ కార్యాలానికి వచ్చే ప్రజలకు గాని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాల ప్రభావంతో ఆఫీసులోని విద్యుత్ సరఫరా లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడుతుందని ఆఫీస్ సిబ్బంది తరచూ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల శ్రీరాంపూర్ మండల కేంద్రానికి మంత్రుల బృందం పర్యటించడంతో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ అనుభవం కల నాయకుడిగా ముందుకు వచ్చి నూతన తాసిల్దార్ భవనాన్ని మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. దీని దృష్టిలో ఉంచుకొని గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఆఫీసులోకి నీరు రావడంతో కలెక్టర్ సంబంధిత మంత్రివర్యులు వెంటనే చొరవ తీసుకొని నూతన తాసిల్దార్ భవనాన్ని మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మానవత్వం చాటుకున్న..ఎల్ఐసి డిఓలు ఏజెంట్లు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, జూలై 27 అక్షరం న్యూస్:**
తల్లి తండ్రి కోల్పోయి అనాధలైన ఇద్దరు పిల్లలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్లు మరియు ఎల్ఐసి ఏజెంట్లు మండలంలోని ఆశన్న పల్లి గ్రామానికి చెందిన మంద ఐలయ్య గత 7 నెలల క్రితం మరణించగా సోమవారం తల్లి మంద భాగ్య కూడా మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు కొడుకు మంద అభిలాష్ పదవ తరగతి చదువుతుండగా కూతురు మంద మనిషా ఏడవ తరగతి పెగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు నిరుపేద కుటుంబం కావడంతో వారికి ఎల్ఐసి డి,వో ఆకారపు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు అందరూ కలిపి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సహాయం చేసిన వారిలో ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్లు సప్తె విశ్వనాథం, లట్ట మధుకర్, టి అఖిల్ యాదవ్, బొమ్మనవేన సిద్ధార్థ్, ఎల్ ఐ సి అడ్వైజర్లు ముస్కు అశోక్, కాసర్ల మౌనిక, ములుకుంట్ల నరేష్, అనుముల రాజు, అనుముల అశోక్, తోడేటి కిరణ్, గోగుల విష్ణువర్ధన్ రెడ్డి, లోమిట మహేందర్లు ఉన్నారు కాగా ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కదురు మానస సతీష్, పెండ్లి సంపత్, మంద రాజిరెడ్డి, ఎరుకల రాము, మంద అన్వేష్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు విస్తరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఉద్యానవన శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-27 అక్షరం న్యూస్**
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును విస్తరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఉద్యానవన శాఖ పై సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో 2000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1500 ఎకరాల పరిధిలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 200 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంటేషన్ జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు ముందుకు వచ్చిన రైతులు త్వరితగతిన పంట పొలాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, డ్రిప్ ఏజెన్సీ లతో సమన్వయంతో పని చేస్తూ రైతులకు సకాలంలో డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు పండ్ల తోటలు పెంపకం, కూరగాయల సాగు, ఇతర ఉద్యానవన శాఖ కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐటీఐ అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఐటీఐ సమస్యల పరిష్కార ప్రతిపాదనలు సమర్పించాలి**
**ఐటిఐ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-27 అక్షరం న్యూస్**

జిల్లాలోని ఐటీఐ కేంద్రం అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి ఐ టి ఐ ను ఆసాంతం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఐటిఐ లకు అనుసంధానంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనుల పురోగతి, ఐటిఐ కోర్సులు, యూనిట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, క్యూ.సి.ఐ గ్రేడింగ్, ఐటిఐ కేంద్రానికి ప్రస్తుతం ఉన్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి ఐటిఐ లో 9 ట్రేడ్ లు, 22 యూనిట్లు ఉన్నాయని, దాదాపు 472 మంది విద్యార్థులు చదువుతున్నారని ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో కాంపౌండ్ వాల్ కొంత దెబ్బతిందని, అదేవిధంగా ఐటిఐ సెంటర్లో రా మెటీరియల్, ఎక్విప్మెంట్ కొరత సమస్య ఉందని వీటి అధిగమించేందుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి లోని ఐటిఐ సెంటర్ కు క్యూ.సి.ఐ 8.5 గ్రేడింగ్ ఉందని, దినిని మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిఐ కేంద్రాల ద్వారా యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఐటిఐ కేంద్రం సమర్థవంతంగా నిర్వహించాలని, ఐటిఐ సెంటర్ నిర్వహణ అవసరమైన రా మేటిరియల్, ఇతర సమస్యల పరిష్కార ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిఐ కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐటిఐ ప్రాంగణంలో నాటే మొక్కల సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఐటిఐ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బి.వెంకట రెడ్డి, శిక్షణ అధికారులు జి శ్రీనివాసరావు మల్లికార్జునరావు దత్తాత్రేయ, ఇతర సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం



**పెద్దపల్లి టౌన్ జూలై 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి డా,,దాసరి మమత రెడ్డి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో 33 అంశాలకు గాను 32 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు ఒక్క అంశాన్ని వాయిదా వెయ్యగా ప్రధాన అంశాలను బిల్డింగ్ ప్రారంభోత్సవం వర్షాల కారణంగా గుంతలు పూడ్చుడం వర్షపు నీరు నిల్వ ఉన్న చోట్ల తీసుకోవాల్సిన చర్యలు బతుకమ్మ పండుగ మరియు వినాయక నిమజ్జనం ఏర్పాట్లు గురించి తీర్మానం చేశారు అలాగే ఇటీవల బదిలీపై వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్ చైర్ పర్సన్ కమిషనర్ మరియు కౌన్సిల్ సభ్యులు శాలువలతో సన్మానించి వీడ్కోలు పలికారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత చేప పిల్లల బదులు సంఘాల అకౌంట్లో డబ్బులు వేస్తే నాణ్యమైన చేప పిల్లలను సమకూర్చుకుంటాం

**మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్**

**ఓదెల/ పెద్దపల్లి జులై 27(అక్షరం న్యూస్)**

ప్రభుత్వం మత్స్య సహకార సంఘాలకు ఉచిత చాప పిల్లలు నాణ్యమైన పిల్లలు రాకపోవడంతో అదేవిధంగా విపరీతమైనటువంటి బుర్కా మెరిగ రావడం వల్ల సరి అయినటువంటి టైంలో చాపలు అభివృద్ధి చెందడం లేదని అందువలనే ప్రతి సంఘానికి సంబంధించిన పారితోషకం వారి అకౌంట్లో వేస్తే సంఘం తరఫున ఇంకా కొన్ని డబ్బులు సమకూర్చుకొని నాణ్యమైన రఘు బంగారు తీగ బొచ్చ గ్యాస్ కట్ మొదలైన నాణ్యమైన పిల్లలను తెచ్చుకొని సంఘాలను అభివృద్ధి చేసుకుంటామని మత్స్య సహకార సంఘ జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చాప పిల్లలు నాసిరకంగా అదేవిధంగా అనేక రకాల బుర్కా మెరిగ రావడంతో అది చెరువులో ఉన్న రఘు బొచ్చ గ్యాస్ కట్ బంగారు తీగ ఇలాంటి చాపలను పెరగనివ్వడం లేదని బురకనే చాప మూడు నెలలకు ఒకసారి పిల్లలను ఉత్పత్తి చేస్తదని అదే చాప ఇతర పిల్లని తినేసి మత్స్య సంపద విపరీతమైనటువంటి నష్టం చేస్తుందని ఈ సంవత్సరం ఏ చెరువులో చూసిన విపరీతంగా ఈ బురకను మత్స్యకారులు వదిలేస్తే చెరువులని కంపు పట్టిపోయినాయి అని అలాంటి కల్తీ చాపల వల్ల మత్స్యకార సంఘాల కుటుంబాలు విపరీతంగా నష్టపోతున్నారని అన్నారు వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి ఉచిత చాప పిల్లలకు బదులు దానికి సంబంధించిన అమౌంటు సంఘాల అకౌంట్లో వేస్తే నాణ్యమైన చేప పిల్లలు తెచ్చుకొని సంఘాలను అభివృద్ధి చేసుకుంటామని మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చెట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్యకారులకు విస్మరించిందని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్య పరిశ్రమ మొండి చేయి చూపిందని రాష్ట్రంలో ప్రభుత్వం రావడానికి మత్స్యకారులే ప్రధాన కారణమని దాన్ని విస్మరించి మత్స్యశాఖకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు అదేవిధంగా ఎంతోమంది మత్స్య కార్మికులు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్య శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తారని ఎదురు చూశామని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపించడం చాలా విచారకరమని అన్నారు బడ్జెట్లో నిధులు కేటాయించి కొత్త పథకాలు ప్రవేశపెడతారని కలలుగన్న మత్స్య కార్మికులకు నిరాశ మిగిలిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మత్స్యకారులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు



## వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...!





**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 27 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన వేగండ్ల సరోజన,కుమ్మరి లక్ష్మి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం రోజున వారి వారి ఇళ్లకు వెళ్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకుంటున్న నిరుపేదలకు సీఎంఆర్ చెక్కులను అందజేయడం చాలా సంతోషకరమని వారన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, బిసి సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, పాస్ డైరెక్టర్లు తోట రాజు, కొండ శేఖర్, నాయకులు లాల నగేష్, వస్తాది కృష్ణ గౌడ్,నాగుల మహేష్ గౌడ్, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

## బీటెక్ బయోటెక్నాలజీ ఫార్మాట్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు ప్రభుత్వ అనుమతి

**కళాశాల యజమాన్యం కృతజ్ఞతలు**

**పెద్దపల్లి ప్రతినిధి జులై 27 అక్షరం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వి ద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం గారికి రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావుకి రెక్టార్ డాక్టర్ కే విజయ్ కుమార్ రెడ్డికి డైరెక్టర్స్ డాక్టర్ ఎస్ తార కళ్యాణి డాక్టర్ బి రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన కళాశాల చైర్మన్ శ్రీ ఎడవల్లి నవీన్ కుమార్ , డైరెక్టర్ ఎడవల్లి నవత ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణలో ఈ కోర్సులకు అనుమతి పొందిన ఏకైక కళాశాల తమదని ఈ సందర్భంగా తెలిపారు.భవిష్యత్తులో బయోటెక్నాలజీ , ఫార్మాక్యుటికల్ ఇంజనీరింగ్ రంగంలో బహుళ అవకాశాలు ఉంటాయని తెలిపారు .ప్రస్తుత సమాజం వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతుందని. బయోటెక్నాలజీ , ఫార్మాసిటికల్ రంగాలలో చాలా పరిశోధనలు జరుగుతున్నాయని భవిష్యత్తులో ఈ రంగంలోని నిపుణులు చాలా అవసరమని ఈ సందర్భంగా తెలిపారు .కళాశాల స్థాపించిన నాటి నుండి కూడా గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మంచి ఉజ్వల భవిష్యత్తు ,ఉద్యోగ అవకాశాలను కలిగించే కోర్సులను ప్రవేశ పెడుతూ కొన్ని వేల తెలంగాణ విద్యార్థులకు మంచి విద్యను అందించి వారు ఉన్నతంగా స్థిరపడడానికి ఉపయోగపడినందుకు తమ కళాశాల చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు .ఎంసెట్ రెండవ విడత కౌన్సిలింగ్లో విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.బయోటెక్నాలజీ , ఫార్మాసక్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ ఇద్దరు కూడా అర్హులే అని ఈ సందర్భంగా తెలిపారు.ఎంసెట్ రెండవ విడత కౌన్సిలింగ్ లో విద్యార్థులు కోర్సులను ఎంపిక చేసే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.
కళాశాల యొక్క అనుభవము దాంట్లో ఉన్న కోర్సులు పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ బిటెక్ ఎంటెక్ ఎంబీఏ కోర్సులు మరియు ప్రతి ప్రోగ్రాం లో కూడా ఉన్న కోర్సులు ఇవన్నీ కూడా పరిగణలోకి తీసుకొని విద్యార్థులు కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.



తెలంగాణ రాష్ట్రంలోనే అతికొద్ది కళాశాలలో మాత్రమే ఈన్ని కోర్సులు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.తమ కళాశాలలో బీటెక్ లో 8 కోర్సులు మరియు ఎంటెక్ లో మూడు కోర్సులు డిప్లమాలో మూడు కోర్సులు ఎంబీఏ తో పాటుఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీటెక్ ఎంటెక్ ఎంబీఏ డిప్లమా ఉన్న కళాశాల ఏకైక కళాశాల మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల అని తెలిపారు.విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా తమ ప్రాంతంలో ఉన్న కళాశాలను ఎంపిక చేసుకోవాలి అని చెప్పారు.

## ఉగ్రవాదం ఉనికి లేకుండా చేసే పనిలో దేశ భారతసైన్యం

**-టెర్రరిజాన్ని పెంచిపోషించిన కాంగ్రెస్..**
**-అమరవీరులకు బిజెపి ఘన నివాళి**



**పెద్దపల్లి టౌన్ జూలై 27 అక్షరం న్యూస్**

అరవైయేళ్ళ పాటు పరిపాలన సాగించిన కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ విధానాల వల్లే దేశంలో ఉగ్రవాదం వేర్లు బలపడ్డాయని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ అన్నారు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు మేకల విజయ్ కుమారుతో కలిసి జెండా చౌరస్తాలో కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు కొవ్వత్తులతో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ 25యేళ్ళ క్రితం దేశ రక్షణలో భాగంగా పాకిస్తానుతో జరిగిన యుద్ధంలో 527మంది సైనికుల ప్రాణత్యాగాల ఫలితంగా ఈనాడు దేశం సుభిక్షంగా వెలుగొందుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు దేశ ప్రధానిగా నరేంద్రమోదీ భాద్యతలు చేపట్టిన నాటి నుండి ఉగ్రవాదాన్ని అణచివేయడంలో ఎలాంటి చర్యకైనా వెనకాడటం లేదన్నారు ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భాగంగా సైనికులకు అన్ని రకాల విచక్షణ అధికారాలు కట్టబెట్టినట్లు వివరించారు రక్షణరంగ వ్యవస్థను సైతం ఆధునీకరించడంతో పాటు ప్రపంచంలోనే అత్యంత సామర్థత కలిగిన సైనిక బలాన్ని కలిగి ఉన్నట్లు తెలిపారు శత్రు దుర్భేద్యమైన అత్యాధునిక ఆయుధాలు భారత సైన్యం అమ్ములపొదిలో ఉండటం గర్వకారణమన్నారు ఇస్లామిక్ టెర్రరిస్టులతో పోరులో మరణించిన సైనికుల త్యాగాలను దేశ యువత గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని రాజగోపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజం మహంతకృష్ణా గుడ్ల సతీష్ పోల్సాని సంపత్ రావు వేల్పుల రమేష్ బొడ్డుపల్లి అంజి పిట్ట భాస్కర్ వినయ్ గాదాసి సతీష్ చంద సతీష్ నక్క శ్రీనివాస్ ఆనంద్ రావు మీసాల సత్యనారాయణ హిందూ వాహిని సాయి శ్రీనివాస్ యాదవ్ సోడా బాబు మోషన్ పల్లి శ్రీధర్ సొల్లూరి మణి కంఠ మహేందర్ పోగుల రాజు తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడి చిత్తడే

- దారి లేక ఇబ్బంది పదుతున్న కార్మికులు
- యాజమాన్యం పట్టించుకోని చర్య తీసుకోవాలి
- పరిసరాలను పరిశీలించిన ఐఎన్టియుసి నాయకులు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 27 అక్షరం న్యూస్:**

చినుకు పడితే చాలు ధరంతా చిత్తడి చిత్తడై భూరాధామయం అవుతున్న సింగరేణి కార్మికుల వేదలను పట్టించుకునే నాథుడే కరువాయాడంటూ ఆర్జీ-3 ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రామగుండం డివిజన్ ఓసిపి - 2 వెళ్లే దారి అధ్వానంగా తయారై కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులు గా కురుస్తున్న వర్షాలతో ఓసిపి 2 పూర్తిగా జల మాయం అయింది. అధికారుల నిర్లక్ష్యం తో ప్రతి సంవత్సరం ఇలానే జరుగుతుంది.అయన కూడా అధికారుల లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సరిగా తీసుకోక పోవడం తోనే ప్రతి సంవత్సరం మన్వే, ఎస్ఎంఈ సెక్షన్ పూర్తి గా మునిగి పోతున్నాయి. కార్మికులు డ్యూటీ కి వచ్చిన తరువాత వారి డ్రెస్ లు షూస్ పెట్టుకునే బాక్సులు పూర్తిగా మునిగిపోయి షూస్ ,పనిముట్లు అందులోనే ఉంటూ పూర్తిగా చెడిపోతునాయి అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు నిలిచి కార్మికులు ఉండే రెస్ట్ తీసుకొనే రెస్ట్ షెల్టర్ రూం లోని వర్షపు నీరు చేరి కార్మికులు కన్యాంటిన్ మరియు బైక్ షెడ్ లలో నిల్చని ఉండే పరిస్థితి ఏర్పడిందని కార్మికులం అంటున్నారు. కార్మికులు డ్యూటీ కి వచ్చే ఒసిపి2 మైన్ లోపల అంతర్గత రోడ్లు సరిగా లేవు.వాటిని కూడా త్వరగా రోడ్డు నిర్మాణాలు చేయాలని ఐఎన్టియుసి ఆధ్వర్యం లో యాజమాన్యానికి చెప్పినప్పటికీ వినిపించుకోవడంలేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులు ఐఎన్టీయూసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఒసిపి2 పని స్థలాలను , వర్క్ షాప్ మరియు గని ని పరిశీలించిన వారి లో ఐ ఎన్ టి యు సి ఆర్ జి త్రీ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ దుండే రాజేందర్ సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, ఒడేటి చంద్రశేఖర్, బండ సమ్మయ్య , రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### కేకే చికెన్ సెంటర్ ముజ్జు మరణం వారి కుటుంబానికి తీరనిలోటు

**పెద్దపల్లి టౌన్ జూలై 27 అక్షరం న్యూస్**

కేకే చికెన్ సెంటర్ ముజ్జు మరణం వారి కుటుంబానికి తీరనిలోటని టీఎస్పీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల అన్నారు పెద్దపల్లి పట్టణానికి చెందిన కేకే చికెన్ సెంటర్ యజమాని ముజ్జు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుమారున్ని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబానికి అండగా ఉంటామని చిరుమిల్ల రాకేష్ అన్నారు పరామర్శించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్ తదితరులు ఉన్నారు



# అధిక వర్షాలలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై సమీక్ష



చొప్పదండి/ కరీంనగర్ జులై 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయం లో మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు అధ్యక్షతన, సానిటరీ ఇన్స్పెక్టర్అ, వార్డు అధికారులతో కలిసి అధిక వర్షాల వలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ యొక్క సమీక్ష సమావేశం లో అధిక వర్షాల వలన పట్టణ ప్రజలు అప్రమత్తం గా వుండాలని, అలాగే విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలకు సూశించారు.

# వెదురుగట్ట లోని అంగన్వాడీ కేంద్రం లో ఈసీసీఈ డే ప్రోగ్రాం



చొప్పదండి/ కరీంనగర్,జులై 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని అంగన్వాడీ కేంద్రం లో శనివారం రోజున ఈసీసీఈ డే ప్రోగ్రాం ఎర్లీ చైల్డ్ ఉడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) ను నిర్వహించారు. ఈ ఈసీసీఈ డే లో శిశువుల అనగా ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి విద్యా, సంరక్షణ గూర్చి తల్లులకి వివరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ జీ. రమ , ఆశా కార్యకర్త స్వరూప, అంగన్వాడీ ఆయా, తల్లులు పాల్గొన్నారు.

# గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో పెరుగు మోహన వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ వైరా జూలై 27 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో వైరా పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పెరుగు మోహన వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ప్రసాద్ రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో ఉండి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మోహన వెంకటప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నాయకులు, ప్రజల మధ్య పార్టీలు ముఖ్యం కాదని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల నాని స్థానికులు ఉన్నారు.

# జక్కంపూడి కి నివాళులర్పించిన పోతినేని ..



ఖమ్మం/ తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి మరణం ఖమ్మం జిల్లాకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య పులి కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, ముచ్చంతల చెన్నయ్య, గుంటుపల్లి వెంకటయ్య, మన్నేపల్లి రామారావు, పేరసాని వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి...



జర్నలిస్టుల పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలి...

విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సిట్లు ఇవ్వాలి...జర్నలిస్ట్ సురేష్...

మహబూబాబాద్ /గార్ల /జులై 27/అక్షరం న్యూస్...

విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం పేద వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సీట్లు ఇవ్వాలని జర్నలిస్ట్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రయివేట్ విద్యాసంస్థ వంద మందిలో 25మంది పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు. జర్నలిస్టులలో మెజారిటీగా పేద వర్గాల వారే ఉన్నారన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ జారీ చేసి వెంటనే అమలు చేయాలనీ కోరారు. జర్నలిస్టులు ఎలాంటి జీత భత్యాలు లేకుండా సమాజహితమే లక్ష్యంగా అనేక కష్టానష్టాలను ఓర్చుకొని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమస్య సాధనకు వారధిగా పని చేస్తూ నిస్వార్థంగా తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నారని, జర్నలిస్టుల పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సీపీఆర్ ద్వారా గుండె పోటుతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ని కాపాడవచ్చు



ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ ఏ.పీ.జె.అబ్దుల్ కలాం కార్డియో పల్మనరి రీససిటేషన్ (సీపీఆర్)కార్యక్రమం

సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.: ఎల్.భాస్కర్ నాయక్

భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ జులై.27/ అక్షరం న్యూస్బీ సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్.భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. డాక్టర్ ఏ.పీ.జె.అబ్దుల్ కలాం జ్ఞాపకార్థం పునర్జన్మ కార్డియో పల్మనరి రీససిటేషన్ (సీపీఆర్)కార్యక్రమం కొత్తగూడెం వైద్య కళాశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు, చాతకొండ బెటాలియన్ పోలీసులకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేగల్ల సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఎల్ . భాస్కర్ పాల్గొని సీపీఆర్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

కార్డియో పల్మనరీ రిసాసిటేషన్ (సిపిఆర్) అనేది ఊపిరితిత్తులు ఆగిపోయిన తర్వాత కూడా వ్యక్తిని సజీవంగా ఉంచడానికి సహాయపడుతుందని, కృత్రిమ శ్వాసలను ఇవ్వడం మరియు చాతిని నొక్కడం తద్వారా తిరిగి గుండె లయలోకి వచ్చి శరీరంలోని మిగిలిన భాగాలకు రక్తాన్ని సరఫరా చేస్తుందని, సడన్ కార్డియాక్ అరెస్టు అనేది గుండె లయ మారడం కారణంగా గుండె పనితనం ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని, ఎలాంటి పరిస్థితి లో వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేనట్లయితే ఆకస్మిక గుండెపోటు వచ్చి వ్యక్తి మరణానికి దారితీస్తుందని వివరించారు. ఆకస్మిక కార్డియాక్ అరెస్టు కోసం అత్యవసర నిర్వహణలో కార్డియో పల్మనరీ రీససిటేషన్ మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడి )ఉంటాయని, వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని, సిపిఆర్ చాతి దగ్గర నొక్కడం మరియు రెస్క్యూ శ్వాసలు ఒకదాని తర్వాత ఒకటి ఇవ్వాలని, అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్ తో కూడిన రక్తాన్ని ప్రసరింప చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.ఏఈడి అనేది పోర్టబుల్ పరికరం ఇది దాన్ని సాధారణ లయను పునరుద్ధరించడానికి గుండెకు విద్యుత్ షాక్ ను అందిస్తుందని , సిపిఆర్ మరియు ఏఈ డి తక్షణమే నిర్వహించబడితే సడన్ కార్డియాక్ అరెస్టు నుండి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, వాస్తవానికి సిపిఆర్ మరియు డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50 శాతం వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజా కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.మధువరన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉల్వనూరు వైద్య అధికారి తేజస్విని పాల్గొని సీపీఆర్ పై అవగాహన కల్పించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఇరువురి కుటుంబాలను పరామర్శించిన కేకే

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూలై 27 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం కేంద్రంలో వివిధ గ్రామాల్లో చనిపోయిన వారి కుటుంబీకులను.ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరమశించారు.పార్టీ సీనియర్ కార్యకర్త కోట గారి లింగం వాళ్ళ అమ్మ స్వర్గస్తులైనారు వారిని మరియు దమ్మన్నపేట గ్రామంలో జనగాం మల్లయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం.గోరింటల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో గోరంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 60 వేల రూపాయల చొప్పున మంజూరు అయినా చెక్కులు ఈరోజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,హమీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్శ హనుమాన్లు,కొమిరిశెట్టి తిరుపతి,గోరింటాలగ్రామ శాఖ అధ్యక్షులు మరియు అజ్మీరా భాస్కర్ నాయక్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖమ్మం వినియోగదారుల సమాచారం హక్కు చట్టం చైర్మన్ గా కేశవ్ గౌడ్..



నియామక పత్రం అందించిన తెలంగాణ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్..

ఖమ్మం/ తల్లాడ జూలై 27 (అక్షరం న్యూస్):

ఖమ్మం జిల్లా జాతీయ వినియోగదారుల హక్కు సమాచార చట్టం. కంటే కేశవ్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ చైర్ పర్సన్ నల్లమోస శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకొన్నారు. ఈ సందర్భంగా కేశవ గౌడ్ మాట్లాడుతూ ఈ పదవికే వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మహోన్నత అవకాశం కల్పించిన జాతీయనేషనల్ సమాచార చట్టం హక్కు చైర్ పర్సన్ .ఎం.వి నాగేశ్వరరావు.ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే అనేక పదవులను అధిరోహించానని, వాటన్నిటికీ న్యాయం చేస్తానని వెల్లడించారు. అందర్నీ కలుపుకొని పోయి పదవుకే వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# విద్యుత్ ఘాతంతో యువతి మృతి.



నాగర్ కర్నూలు జిల్లా /తెల్కపల్లి /జూలై 27(అక్షరం న్యూస్ )

తెల్కపల్లి మండల పరిధిలోని

పెద్దపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై యువతి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది . ఎస్ఐ బి నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పెద్దపల్లి గ్రామానిచెందిన చటమోని రాజేశ్వరి (26 ) శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మేకలను మేపుతుండగా ప్రమాదవశాత్తు తన పక్క పొలంలో గల ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ కాలు తగిలి విద్యుత్ ఘాతంతో మృతి చెందినది. భర్త చటమోని రాము ఇచ్చిన దరఖాస్తుపై బి నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో అన్నదాన వితరణ...





**ఖమ్మం/వైరా జూలై 27 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అద్వర్యం లో లయన్ ఉంద్రు శ్యామ్ బాబు అమ్మ ఉంద్రు అమ్మాజీ 5 వ వర్ధంతి సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఉంద్రు శ్యామ్ బాబు వరలక్ష్మి దంపతులను అభినందించారు వర్ధంతి సందర్భం గా వృద్ధులకు అన్నదానం చేయడం మంచి ఆలోచన అని తెలిపారు ఈ కార్యక్రమము లో జివిస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,జెసి ఉంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, ఉంద్రు అజయ్, ఉంద్రు జస్వంత్, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



## బ్లూ క్రాస్ సంస్థను సందర్శించిన మున్సిపల్ కమిషనర్లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 27/ అక్షరం న్యూస్ : వీధి కుక్కల బెడదను తగ్గించడంలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ గారి ఆదేశాల మేరకు వివిధ మునిసిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ ల కమీషనర్లు బ్లూ క్రాస్ సంస్థ, జూబ్లీహిల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లూ క్రాస్ సంస్థ ఫౌండర్, చైర్మెన్ అమల అక్కినేని కుక్కల స్టిరిలైజేషన్, గ్రూమింగ్ విధానమును వారికి వివరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 27/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో యాదవ్స్, గుల్లకడి గ్రేవ్‌యాడ్ బాత్‌రూంలు, కంపౌండ్ వాల్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్నామన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపి రెడ్డి, వరదయ్య పంతులు, కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, సత్తన్న, సతీష్, జంగన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన నార్సింగి చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 27/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా రవి, ఉపాధ్యాయులుగా రాములు అందించిన విద్యా సేవలు మరువలేనివని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉపాధ్యాయుల బదిలీని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాల్గొని సన్మానించారు. ఈసందర్భంగా వారు పాఠశాలలో చేసిన విద్యా సేవను కొనియాడారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మ వీర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపి రెడ్డి, మాజీ సర్పంచులు పేరడీ సంజీవ రెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, క్యాతం దశరథ్, కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరాములు, క్రాంతి, ఆఫ్జల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. వారి స్థానములో కొత్తగా ప్రధాన ఉపాధ్యాయులుగా బసవేశ్వరయ్య, ఉపాధ్యాయురాలు కృష్ణవేణిలు వచ్చినట్లు తెలిపారు.

## డెంగ్యూ మలేరియాపై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 27/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని గండి మాసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు సచిన్ ఆధ్వర్యంలో హెల్త్ ఎడుకేటర్ దస్తిరాం,ఏఎన్ఎం పూలాబాయి,ఆశ వర్కర్ సుజాత లు వర్షాకాలంలో వచ్చే వ్యాదుల పట్ల విద్యార్థులకు అవగాహనకల్పించారువర్షాకాలంలో మలేరియా డెంగ్యూ,డయేరియా,విరేచనాలు రాకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఎక్కడ కూడా నీరు నిల్వలేకుండ చూసు కోవాలని,ప్రతి శుక్రవారం ఫ్రైడే ఈ జ్ డ్రైడే గా పాటిస్తూ ఈగలు,దోమలు లే కుండా చూసుకుంటే కలరా, డయోరియా వంటి అంటూ వ్యాదులను అరికట్టవచ్చని తెలిపారు.త్రాగే నీటిని విధిగా వేడిచేసి చ ల్లార్చి గోరు వెచ్చని నీటిని మాత్రమే త్రాగా లని విద్యార్థులకు సూచించారు విరేచనా లు అయినపుడు అశ్రద్ధ వహించకుండ డా క్టర్ ను సంప్రదించాలని సూచించారు. వీలై తే ముందుగా ఓఆర్ యస్ ద్రావణాన్ని తీ సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు ఎల్ రాజు ఉపా ద్యాయులు వెంకటరమణ సుభాష్ సాయు లు,మురళీ,శివలింగం ,విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు

## జక్కంపూడి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన..మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం, బిల్లుపాడు గ్రామానికి సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. జక్కంపూడి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి మరణం చాలా బాధాకరం అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండల రైతు సమన్వయ సమితి సభ్యులు దుగ్గిదేవర వెంకటలాల్, మువ్వ మురళీ, జక్కంపూడి వీరభద్రరావు, సతీష్, దేవేల బాబు, రామాప్పరావు తదితరులున్నారు.

## అంగరంగ వైభోగంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారం మహోత్సవం..





కుట్టు మిషన్ , గ్రైండర్ , స్కాలర్షిప్ల , నిత్యవసర సరుకులు పంపిణీ...

ఖమ్మం/ తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం గుట్టల బజార్లో గల ఏసి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఏర్పడిన ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ వారి పాలకవర్గం కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ విచ్చేసి సంఘ పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుత ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ తక్షణ మాజీ అధ్యక్షులు గోల రాధాకృష్ణమూర్తి ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామిగా నిలిపి రికార్డు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టారని రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించారని ఇప్పుడు ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు కూడా ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేసి ఖమ్మం నగర 60 సంఘానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు . నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికల్లో నాకు ఓటు వేసిన ఆర్యవైశ్య సోదరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మరియు నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులకు ప్రముఖులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు . నా మీద పెట్టిన బాధ్యతను నేను నా సాయ శక్తుల కృషి చేసి మన ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులుగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి , వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్ , ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , కోశాధికారి రాయపూడి జయరాం , ఉపాధ్యక్షులు వూటూరి లక్ష్మీనరసింహారావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి దివాకర్ గుప్తా , అదనపు కార్యదర్శి ఎడమ కంటి రామారావు , అదనపు కోశాధికారి కూరా శ్రీనివాస్ , ప్రోగ్రాం కమిటీ చైర్మన్ బూర్లె పుల్లారావు , యువజన విభాగం అధ్యక్షులుగా పబ్బతి ప్రదీప్ , విద్యానిధి చైర్మన్ గా డాక్టర్ డి పి సి రావు మరియు వివిధ కమిటీలకు చైర్మన్ గా కో చైర్మన్గా సంఘ ఉపాధ్యక్షులుగా సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు . వారందరికీ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా పదవీ ప్రమాణం చేసిన ఆర్యవైశ్య కార్యవర్గం నుండి పేద ఆర్యవైశ్యులకు ఒక కుటుంబానికి కుట్టు మిషన్ , ఒక కుటుంబానికి గ్రైండర్ ఏడుగురు విద్యార్థులకు స్కాలర్షిప్ల , 20 మంది పేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించారు .

## శేషగిరినగర్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



నూతన సెక్రటరీకి సన్మానం చేసిన కరిష రత్నకుమారి బృందం

భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ జులై.27/ అక్షరం న్యూస్‌బీ లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ పంచాయతీ లో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న సెక్రటరీ సంజీవిని శాలువాతో సత్కరించి ఆహ్వానించి శేషగిరినగర్ లో ఉన్న పలు సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. ముఖ్యంగా వర్షాల కారణంగా దోమలతో అనారోగ్యం పాలు కాకుండా రోడ్ల వెంట పెరిగిన రోట్టని తీయించి బ్లీచింగ్ చల్లించాలని, సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు నిర్మించాలని, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి కరెంటు మీటరు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్న వారందరికీ కరెంటు సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని,10 సంవత్సరాలనుండి పెన్షన్లు, రేషన్ కార్డులు, రాని వారికి అవి అందేలా చూడాలని, ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ఆర్అండ్ బి, సింగరేణికి సంబంధించిన రవాణా రోడ్డు శేషగిరి నగర్ సరిహద్దుల్లో పెద్ద పెద్ద గుంటలతో ఉండటంతో స్కూల్ పిల్లలకు, కూలి పని చేసుకుని వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంది ఈ సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని ఆమె కోరారు. పంచాయతీ వర్కర్స్ మల్లికార్జున్, కోటయ్య, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉపసర్పంచ్ కని, గ్రామ పెద్దలు, రవీందర్, రాందాస్, నరేష్, కొప్పుల రమేష్, రాములు, ధర్మ, యాదగిరి, బాబురావు, కరిష రత్నకుమారి కో ఆప్షన్ సభ్యులు సిపిఐ, దేవి ఆశా వర్కర్, మధుశీల గ్రామ దీపిక, కృపా రేచల్ (మాజీ వార్డ్ నెంబర్, బుజ్జమ్మ పంపు డ్రైవర్, రేణిగుంట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మాజీ సర్పంచ్‌పై డీఎల్పీవో విచారణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 27: రఘునాథపల్లి తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ పై ప్రజాదర్బార్ లో వచ్చిన ఫిర్యాదు మేరకు జీపీ కార్యాలయంలో డీఎల్పీవో పార్థసారథి శనివారం విచారణ చేపట్టారు. తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ పం చాయతీ నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు పంచాయతీ అనుమతులు లేకుండనే అక్రమ ఇంటి నిర్మాణం చేపట్టడని ఆరోపిస్తు రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే ప్రజాదర్బార్ లో గ్రామానికి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ విచారణ నిర్వహించి, మిగతా విచారణ బాధ్యతను డీఎల్పీవో పార్థసారథికి అప్పగించారు. అడిషనల్ కలెక్టర్ అదేశాల మేరకు తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ డీఎల్పీవో జీపీ కార్యాలయంలో చేపట్టిన విచారణకు శివకుమార్ హాజరు కాగా, ఫిర్యాదు చేసిన వ్యక్తులు హాజరు కాలేదు. పోకల శివకుమార్ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన అయిదు సంవత్సరాలకు సంబంధించిన రికార్డులను రెండు రోజులలో తనకు అప్పగించాలని డీఎల్పీవో పార్థసారథి పంచా యతీ కార్యదర్శి కవితను ఆదేశించారు. ఈ సందర్భంగా పోకల శివకుమార్ పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్నిడి ఎల్ పి ఓ అందజేశారు. వినతి పత్రంలో తన పదవీ కాలం 2019 నుండి 2024 వరకు చేపట్టిన గ్రామాభివృద్ధి పనులు రికార్డులు, రిజిష్టర్లు తీసుకెళ్లి గతంలో డీపీవో, కలెక్టర్ తనపై కొందరు మోపిన అభియోగాలపై విచారణ నిర్వహించిన అబియోగాలు నిరాధారమని రుజువు కావడంతో ఎటువంటి చర్యలకు సిఫారసు చేయకపోవడమే నిదర్శనమని, నాపై అభియోగాలన్ని కొందరు ఉద్దేశ్యపూర్వకంగా దురుద్దేశ్వంతో కూడినవేనని వినతి పత్రంలో శివకుమార్ పేర్కొన్నారు కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్..



ఖమ్మం/తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామానికి చెందిన సింగరేణి మండలం సాయిబాలాజి హొటల్ ప్రొప్రైటర్ మారమైన రామచంద్ర యాదవ్ ( రాము హొటల్ ) తండ్రిగారైన మారబోయిన నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, అఖిలభారత యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ యాదవ్, బండారి ప్రభాకర్ యాదవ్ మద్దె బోయిన మల్లేష్ యాదవ్, పచ్చిపాల వెంకట్ పచ్చిపాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూలై 27: ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ అన్నారు. మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామంలో శనివారం ఆయన రైతు రణమాఫీకి సంబంధించిన వివరాలను రైతులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు పంటల సాగు వివరాలపై అవగాహన పెంపొందించుకోవడానికి వ్యవసాయ అధికారుల నుండి సూచనలు, సలహాలు తీసుకోవాలని అన్నారు. ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఖచ్చితంగా అధార్కార్డు తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎఇవో నీలం సుస్మిత, రైతులు మాచర్ల శ్రీనివాస్, రాంనర్సయ్య, బిక్షపతి, కొమురజీ, యాదగిరి, సిద్దిరెడ్డి, మహేందర్, వీరాస్వామి, భాస్కర్, సత్తయ్య, శ్రీను, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టాలెక్కడ... భూములు ఎక్కడ?






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జులై 27 / అక్షరం న్యూస్:-

అత్యధిక గిరిజన ప్రాంతమైన దమ్మపేట మండలంలోని భూములను కొందరు భూ కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని, దీనికి సంబంధించినఅన్ని ఆధారాలు హక్కుదారులపై ఉన్నా తప్పుడు పత్రాలుతో ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరాలుగా సాగు చేస్తున్నటువంటి భూములలో తప్పుడు పత్రాలు ఎలా సృష్టించారని, ఉమ్మడి రాష్ట్రం నుంచి, నేటి తెలంగాణ రాష్ట్రం వరకు అన్ని పాసుబుక్కులు, ఆధారాలు ఉన్నా ఇతరులకు మా భూమి పై హక్కు పత్రాలు ఎలా వచ్చాయని గిరిజనులు పోలీస్ స్టేషన్ వైపు పరుగు లు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. అసలు విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి రైతుబంధు చెక్కు ఉన్నా సరే, మండల పరిధిలోని అనేక భూములు వేరే వారి ఆధీనంలో కొనసాగుతున్నాయి అంటే, ఇది రెవెన్యూ వ్యవస్థ తప్పిదమా, లేక అమాయక గిరిజన గిరిజనుల పాపమా? అన్ని ఆధారాలు ఉన్నా గిరిజనులు తమ భూమిపై వేరే వారి పెత్తనం చాలా ఇస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసుకునే దుస్థితి ఎందుకు వచ్చిందని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు.

## చొప్పదండి లోని 9 వ అంగన్వాడీ కేంద్రం లో ఈసీసీఈ డే ప్రోగ్రాం



చొప్పదండి/ కరీంనగర్,జులై 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని లోని తొమ్మిదవ అంగన్వాడీ కేంద్రం లో శనివారం రోజున ఈసీసీఈ డే ప్రోగ్రాం (ఎర్లీ చైల్డ్ ఉడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) ను నిర్వహించారు. ఈ ఈసీసీఈ డే లో శిశువుల అనగా ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి విద్యా, సంరక్షణ గూర్చి తల్లులకి వివరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ పీ. కోమల, అంగన్వాడీ ఆయా, ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.

## కొలిమికుంట అంగన్వాడీ కేంద్రం లో ఈసీసీఈ డే ప్రోగ్రాం



చొప్పదండి / కరీంనగర్,జులై 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కొలిమి గుంట లోని రెండవ అంగన్వాడీ కేంద్రం లో శనివారం రోజున ఈశీసీఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) డే కార్యక్రమం ని నిర్వహించారు.ఈసీసీఈ డే లో శిశువుల అనగా ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి విద్యా, సంరక్షణ గూర్చి తల్లులకి వివరించారు.ఈ కార్యక్రమం కి గ్రామ పంచాయతీ సెక్రటరీ లీలాదేవి, అంగన్వాడీ టీచర్ మల్యాల లావణ్య,ఆశ వర్కర్అంగన్వాడీ ఆయా స్వప్న ,తల్లులు గర్భవతులు పాల్గొన్నారు. గర్భిణీలు తీసుకునే ఆహారం జాగ్రత్తలు గురించి గర్భిణీ లకు చెప్పినారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-చొప్పదండి ఎస్ఐ జి.అనూష




చొప్పదండి/ కరీంనగర్, జులై 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి ఎస్సై .జి అనూష హాజరు అయినారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, పట్టుదలతో కష్టపడి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య మంచి విజయాలు సాధించడానికి కృషి చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం మెమోంటోలు ఇచ్చారు. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ,డైరెక్టర్లు పంతగాని అనిల్, కుమార్, వెంగల హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందం స్వప్న,జగన్ ,ఆంజనేయులు ,రాజేశం, సతీష్ ,అనూష, మౌనిక, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరం కథనానికి స్పందన - ప్రధాన రోడ్డుపై బారికేడ్ ఏర్పాటు

- అక్షరం కథనానికి స్పందించి అంబేద్కర్ చౌరస్తా లో
- ప్రధాన రోడ్డుపై గుంత దగ్గర బారికేడ్
- ఏర్పాటు చేసిన చొప్పదండి మున్సిపాలిటీ అధికారులు



చొప్పదండి కరీంనగర్ జులై 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పడ్డ గుంత గూర్చి శుక్రవారం రోజున అక్షరం పత్రిక లో వచ్చిన ‘గుంతలను పూడ్చటమేనా శాశ్వత మరమ్మత్తు చేయరా ‘అనే కథనం కి స్పందించిన చొప్పదండి పట్టణ మున్సిపాలిటీ అధికారులు అంబేద్కర్ చౌరస్తా లోని ఆ గుంత వద్ద తాత్కాలికంగా ప్రమాదం లు జరగకుండా గుంతపై నుండి వాహనం లు వెళ్లకుండా బారికేడ్ ను ఏర్పాటు చేసినారు. అలాగే ఈయొక్క గుంతను శాశ్వతంగా మళ్ళీ గుంత ఏర్పడకుండా మరమ్మతు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గీర్వాణి పాఠశాలలో బోనాల ఉత్సవాలు



చొప్పదండి /కరీంనగర్, జులై 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ముందస్తు బోనాల ఉత్సవాలు నిర్వహించారు.చిన్నారులు దేవి అమ్మవారు,పోతురాజు రూపాలను ధరించి మన దేవి అమ్మవారిని గుర్తు చేసే విధంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ మన తెలంగాణ బోనాల పండుగ విశిష్టత గురించి చెప్పినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సిరిపురం శ్రీనివాస్, కోడూరు నాగరాజు ఉపాధ్యాయురాలు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, హైమావతి, అక్షయ సంజన,అనూష విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయంగా పెద్దదిక్కును కోల్పోయిన తల్లాడ మండలం..





**రాష్ట్ర, జిల్లా స్థాయిలో సుస్థిర స్థానం సంపాదించుకున్న రాయల, జక్కంపూడి..**

ఖమ్మం/ తల్లాడ జులై 27 ( అక్షరంన్యూస్)

రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి నాయకులుగా గుర్తింపు పొందిన, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తల్లాడ మండల నేతలు ఒకే ఏడాదిలో కనుమరుగయ్యారు. ఎంతో అనుభవం, నిబద్ధత, ఏ పనైనా చేసే అంకుటిత దీక్ష కలిగిన నేతలు ఒక్కసారిగా కన్నుమూశారు. తల్లాడ మండలంతో పాటు జిల్లాలో ఏదైనా పని చేయాలంటే మంత్రుల స్థాయిలో ఆ పని పూర్తి చేయగలిగే సత్తా ఉన్న లీడర్లు కన్నుమూశారు. అంతటి పేరు, ప్రఖ్యాతలు పొందిన తల్లాడ మండల నేతలు రాయల శేషగిరిరావు, జక్కంపూడి కృష్ణమూర్తి. ఇరువురు ఒకే మండల వాసులు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ అభివృద్ధే మంత్రంగా, సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారు. వారికి మంత్రుల వద్ద ఉన్న శక్తి, సామర్థ్యాలను ఉపయోగించి అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర సుదీర్ఘంగా పోషించారు. అదేవిధంగా మండల స్థాయి ప్రజలకు అనేక సమస్యలను పరిష్కరించి

వారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాయలను స్వయంగా పేరు పెట్టి పిలిచేంత దగ్గరకు చేరువయ్యారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జక్కంపూడి కృష్ణమూర్తి కూడా ఆయనతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మండలానికి తీసుకువచ్చారు. అదేవిధంగా జక్కంపూడి కృష్ణమూర్తి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రధాన అనుచరుడుగా ఉన్నారు. ఇంతటి పేరు ప్రఖ్యాతలు సాధించిన ఇరువురు నేతలు ఒకే ఏడాదిలో మృతి చెందటం బాధాకరం. వీరి మరణంతో తల్లాడ మండల ప్రజలు రాజకీయంగా పెద్ద దిక్కులు కోల్పోయామని చర్చించుకోవడం వారికున్న ఇమేజ్ ను గుర్తుచేస్తుంది. ఏది ఏమైనాప్పటికి వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు చేసిన అభివృద్ధి, పొందిన మేలు జిల్లా, తల్లాడ ప్రజలకు చిరస్థాయిగా గుర్తుంచుకోవడం ఖాయం.

## తిరుమలాయపాలెం గురుకులంలో ఇంటర్మీడియాట్ స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్..



పాల్గొన్న రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష

ఖమ్మం /తల్లాడ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం, మహబూబాబాద్ రీజియన్ కు సంబంధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు (బాలురు) 174 ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపులలో ఖాళీలకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల తిరుమలాయపాలెం నందు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించారు .ఈ కౌన్సిలింగ్లో 117 మంది విద్యార్థులు ఎంపీసీ మరియు బైపీసీ కి అప్లై చేసుకోవడం జరిగింది.వీరిలో 103 మంది విద్యార్థులకు వివిధ కళాశాలలో ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపు లలో సీట్లు కేటాయించారు.ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ను ఖమ్మం మరియు మహబూబాబాద్ రీజనల్ కోఆర్డినేటర్ ప్రత్యూష అధ్యక్షతన వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ గా కే వెంకటేశ్వర్లు మరియు కో కన్వీనర్ గా తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ పి. సత్య ప్రసాద్ రాజు మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బోస్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు బ్యాండ్ వితరణ



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూలై27(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం మల్లరెడ్డి పేట ప్రాథమిక పాఠశాలకు చెకోటి మహేష్ యాదవ్ మౌనిక దంపతులు బ్యాండు వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయాలలో ఇది ఒక భాగంగా వీటిని అందజేసినట్లు పేర్కొన్నారు.కార్యక్రమానికి వచ్చిన గ్రామ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి మేము అందరం కూడా ముందు వరుసలో ఉంటామన్నార్.బ్యాండు అందించిన మహేష్ కుటుంబానికి ఉపాధ్యాయుల బృందం తర ఫున ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్.ఏ ఏపిసి చైర్పర్సన్ పాతూరి రజిత,పాఠశాల ఉపాధ్యాయులు సతీష్,శివ రామ కిరణ్, శిరీష,స్వప్న,కోపరేటీవ్ మెంబర్ పాతూరి బాలరెడ్డి,యూత్ సబ్యులు అక్కపెల్లి నాగరాజు,ఉప్పుల అరుణ్,అనుప వెంకటేష్,జక్కు నారాయణ,అలకుంట కుమార్,సోమారపు మధు,పోతుల జనార్దన్,బంటు శివ కుమార్,కందుకుల దస్తగిరి తదితరు లు పాల్గొనరు

## మిత్రుడి పార్ధీవదేహాన్ని చూసి కన్నీరుగా విలపించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు..





అసెంబ్లీ నుండి హుటాహుటీనా తరలివచ్చిన మంత్రి తుమ్మల..

జక్కంపూడి కృష్ణమూర్తికి నివాళులు అర్పించేందుకు భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు

ఖమ్మం/ తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్)

విగతజీవిగా ఉన్న తన ఆప్తమిత్రుడి పార్దీవాదేహాన్ని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇదే చివరి చూపు అని, ఇక చూసే అవకాశం లేనందునా మంత్రి కళ్ల వెంట నీళ్లు ఆగలేదు. తన మిత్రుడిని కోల్పోయానని విషయం తెలుసుకున్న మంత్రి అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పటికీ స్నేహం కోసం హుటాహుటినా హైదరాబాదు నుండి తరలివచ్చారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లజాలవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ హుటాహుటిన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంత్రి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులకు భుజం తట్టి ధైర్యం కల్పించారు. అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి అంతిమయాత్రలో మంత్రి పాల్గొన్నారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని చూసేందుకు తల్లాడ మండలంతో పాటు జిల్లా నుండి వివిధ ప్రాంతాల నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుండి ఆయన అభిమానులు కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# పార్లమెంట్..నీతి ఆయోగ్‌ల ప్రతిష్ట పెరగాలి!

హైదరాబాద్, జూలై 27 (( (అక్షరంన్యూస్

బడ్జెట్ సమావేశాల్లో కూడా అధికార పార్టీ తీరు మారడం లేదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు నింపాదిగా, సమయోచితంగా, ప్రజలు మెచ్చుకునేలా సమాధానాలు ఇవ్వడంలో మంత్రులు విఫలం అవుతున్నారు. నీట్‌పై జరిగిన చర్చలో ఇది కనిపించింది. ఇకపోతే సమావేశాల సందర్భంగా నిత్యం సభలో ప్రధాని ఉండడం లేదు. సమస్యలను లేవనెత్తినప్పుడు లేచి సమాధానం ఇవ్వడం బాధ్యత. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ కనీసంగా కేంద్రం బాధ్యతగా ఇంతవరకు సానుకూల సమాధానం ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సమావేశాల్లో చర్చలు కూడా నిష్ఫలం అవుతున్నాయి. అక్కడ కేంద్ర రాష్ట్రాల సమస్యలపై చర్చించడం లేదు. తాజాగా శనివారం జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పంజాబ్, కేరళ, జార్ఖండ్ తదితర రాష్ట్రాల సిఎంలు దూరంగా ఉన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం కేంద్రంపై ఉంది. వారు లేకుంటే ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం లేనట్లుగా గుర్తించి, వారిని పిలిచి మాట్లాడాలి. ఇకపోతే బిజెపియేత రాష్ట్రాల సిఎంలు లేవనెత్తే సమస్యలపై అధికార బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, కేంద్ర మంత్రులు ఎదురుదాడితో దాటవేయడం సరికాదు. బడ్జెట్‌లో లోటుపాట్లను గుర్తించి... ప్రధాని మోడీ కూడా ఎందుకు ఇలా జరిగిందో చూస్తానని చెప్పలేక పోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు ఇవ్వకూడదా అన్నది చెప్పాలి. మీరిచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నారా అన్నది చెప్పాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ తదితర సమస్యలపై ఎందుకు చర్చించరో చెప్పడం లేదు. విభజన సమస్యలపై విధివిధానాలు లేకుండా పదేళ్లు గడిపారు. భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. పార్లమెంటులో చర్చ అన్నది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలి పోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. గతంలో వాజపేయ్, అద్వానీ, పివి నసింహారావుల హయాంలో కూడా సమస్యలపై చర్చ జరిగేది. వారు నిత్యం సమావేశాల్లో పాల్గొనే వారు. కానీ ప్రస్తుతం సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. నిరుద్యోగం, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఏటా వరదలు వస్తున్నాయి. నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతోంది. వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. అయినా పట్టింపు లేదు. మోడీ పదేళ్ల అధికారంలో ఈ సమస్యలపై ఏనాడూ చర్చించ లేదు. సమస్యలను సమస్యగా చూడడం మానేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రధాని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. పార్లమెంట్‌ను నడిపించేం దుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి.. సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. వారిచ్చే సూచనలను పరిగణన లోకి తీసుకోవాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభల కు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యల పై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజా సమస్యలు పార్లమెంట్ దాకా రావు. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేం దుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. ఎందుకంటే నిరుద్యోగం వారికి కనపడడం లేదు. ధరల పెరుగుదల వారి లెక్కలోకి రావడం లేదు. వరదలు, ప్రజల బాధలు వారి లెక్కల్లో లేవోమో. ఇలాంటి పరిస్థితులను అధిగమించి కొత్త సంప్రదాయాలను నెల కొల్పాలి. భారత పార్లమెంట్ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి. నీతి ఆయోగ్ ప్రతిష్టను కూడా పెంచేలా చేయాలి.





హైదరాబాద్,జూలై27 ( (అక్షరంన్యూస్

పామిడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తాము అధికారం లోకి వచ్చిన వెంటనే పామిడి మండలాన్ని మరియు పట్టణాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని ఎన్నికల ముందు మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టాలని ఈరోజు పామిడి పట్టణానికి ఆకస్మికంగా పర్యటించి స్థానిక ఎంపీడీఓ ను కలిసి పామిడి పట్టణం పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఈఓ ను వెంట పెట్టుకుని పామిడి పట్టణంలో నడుస్తూ పట్టణం లో వున్న కరెంటు పోల్స్ మరియు, డ్రైనేజీ వ్యవస్థ ని పరిశీలించి అలాగే పట్టణం లోని ముఖ్యమైన వీధుల్లో తిరిగి అన్ని సమస్యలని తెలుసుకుని రాబోయే కాలం లో ఎలా అభివృద్ధి చేయాలో అంచనా వేశారు.ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా పామిడి పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గుమ్మనూరు ఈశ్వర్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు రావడం అభివృద్ధి కి సంకేతం. బీజేపీ నేత బీవీ. సుబ్బారెడ్డి.




హైదరాబాద్,జూలై27 ( (అక్షరంన్యూస్

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షంచదగ్గ విషయం అని కర్నూలు జిల్లా బీజేపీ నాయకులు బీవీ. సుబ్బారెడ్డి అన్నారు. బీవీ. సుబ్బారెడ్డి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల నష్ట పోయినందున ప్రజలు మాజీ మరియు వైఎస్. జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సుబ్బారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతి కి, పోలవరం ప్రాజెక్టుకు, ఓర్వకల్లు పారిశ్రామిక అభివృద్ధి కి నిధులు కేటాయించినందుకు ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ కి ధన్యవాదాలు తెలిపారు రాయలసీమ ప్రాంతంలో పెండింగ్ ఉన్న సాగు నీటి ప్రాజెక్ట లను పూర్తి చేసి రాయలసీమ అభివృద్ధి కి కృషి చేయాలని ఆయన కోరారు. నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో కర్నూలు విమానాశ్రమం నుంచి విమానాల సర్వీసులు పునరుద్ధరణ కావడం స్వాగతిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

**ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు**

**ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి**





న్యూఢిల్లీ,జూలై27(( (అక్షరంన్యూస్

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి.

ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు

ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కోవాల్సి వస్తుందని ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నుకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అరాచకం చేస్తోదని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# నీతి ఆయోగ్ భేటీని బహిష్కరించడం తప్పు

తెలంగాణలో వేలకోట్ల రోడ్డు ప్రాజెక్టులు చేపడుతున్నాం

రేవంత్ తీరుపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఆగ్రహం

హైదరాబాద్,జూలై27 (అక్షరంన్యూస్

వికసిత్ భారత్ దిశగా అద్భుతమైన బడ్జెట్‌ను మోదీ సర్కారు ప్రవేశ పెట్టిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేదల సాధికారత కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. ఈ బడ్జెట్‌లో పేదల అభ్యుదయానికి పెద్దపీట వేశాం. రైతుల పంటకు కనీస మద్దతు ధర కల్పించే దిశగా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత స్కీం ప్రధాన మంత్రి గరీభ్ కల్యాణ్ యోజన. ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో తెలంగాణలో భారాస ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలకుపైగా రైల్వే బడ్జెట్‌ను తెలంగాణకు కేటాయించాం. 48 వేల కోట్ల రూపాయల రోడ్డు ప్రాజెక్టులు తెలంగాణలో చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్లు విస్తరణ చేస్తాం. రామగుండం ఎరువుల కర్మాగారం తిరిగి ఓపెన్ చేశాం. సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు. ముఖ్యమంత్రికి ఏవైనా విభేదాలు ఉంటే.. తన అభిప్రాయాన్ని నీతి ఆయోగ్ సమావేశానికి హాజరై తెలపాల్సి ఉందని సూచించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించటంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కేంద్రమంత్రి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రహ్లాద్ జోషి చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో ఏపీ, తెలంగాణకు కలిపి రూ.5 నుంచి 6 వేల కోట్లు మాత్రమే గ్రాంట్లు వచ్చాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రూ.26వేల కోట్లను గ్రాంటుల రూపంలో ఇచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం అబద్దాలు చెప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరి వ్యవహరిస్తే.. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని ప్రహ్లాద్ జోషి హితవు పలికాం

# చిత్రోదయం

# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం




హైదరాబాద్, జూలై 27 ((అక్షరంన్యూస్)

వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల



హైదరాబాద్, జూలై 27 ( (అక్షరంన్యూస్)

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

## యానిమల్‌ను వీడని విమర్శలు

- క్షమించాలి...మరోమారు ఇలాంటివి చేయనన్నా
- నటుడు రణ్‌బీర్ కపూర్ స్పందన

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాగోలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది.



కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా . వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా అని రణ్‌బీర్ తెలిపారు. ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నానని తెలిపారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రి కీలక పాత్ర పోషించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానుంది.

# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రి




హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

## బ్లడీ ఇష్క్..సాగతీత సినిమా

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బ్లడీ ఇష్క్'. ఓటీటీ 'డిస్నీహాట్‌స్టార్'లో ఈ మూవీ శుక్రవారం విడుదలైంది. థియేటర్లలో విడుదలే లక్ష్యంగా రూపొందినప్పటికీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజ్ కావడం గమనార్హం. ఆ జాబితాలోదే 'బ్లడీ ఇష్క్' చేరింది. అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో విక్రమ్ భట్ తెరకెక్కించిన చిత్రమిది.అనగనగా ఓ ఐలాండ్. అక్కడ ఇంద్రభవనం లాంటి ఇల్లు. ఆ ఇంట్లో రోమేశ్, నేహా దంపతులు (వర్ధన్ పూరి, అవికా గోర్) మాత్రమే ఉంటారు. భర్తతో ఉన్నప్పుడు ధైర్యంగానే ఉన్నా ఒంటరిగా ఉంటే మాత్రం నేహా భయపడిపోతుంటుంది. ఆ బంగ్లాలో ఏదో ఉందని అనుమానించే నేహాకు అందుకు తగ్గట్టే రాత్రి వేళ విచిత్రమైన శబ్దాలు వినిపిస్తుంటాయి. దీంతో, అదృశ్య శక్తి అదంతా చేస్తోందా? ఈ ఘటన వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుంది. ఇదే విషయాన్ని తన భర్తకు చెప్పగా అతడు మెల్లగా టాపిక్‌ను డైవర్ట్ చేస్తుంటాడు. రోమేశ్ అసలు విషయాన్ని దాచిపెట్టడానికి కారణమేంటి? నేహా ఊహించినట్టు అక్కడ దెయ్యం ఉందా? రోమేశ్ తండ్రి (రాహుల్ దేవ్), ఆయనకు కాబోయే రెండో భార్య (జెన్నీఫర్ పిచినటో) చావుకు కారకులెవరు? రోమేశ్ ఫ్యామిలీ గురించి పూర్తిగా తెలుసుకున్న నేహా చివరకు ఏం చేసిందనేది చిత్ర కథ. ఎడిటింగ్ టేబుల్ వద్దే సినిమా ఫలితం తెలిసిపోతుంది' అంటుంటారు సినీ పండితులు. అలా 'బ్లడీ ఇష్క్' టీమ్ జాగ్రత్తపడి స్ట్రెయిట్‌గా ఓటీటీలో రిలీజ్ చేసినట్టుంది. 'హారర్ థ్రిల్లర్' అంటూ ఈ సినిమాని ప్రచారం చేయడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా అక్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న కథను హారర్ కోణంలో చూపించారు. పెళ్లికి ముందు తన భర్త చేసిన తప్పిదం గురించి తెలిసిన భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. నేపథ్య సంగీతంతో కొంతమేరకు ఉత్కంఠ క్రియేట్ చేయగలిగారు. హీరోయిన్ ప్రాణాపాయ స్థితిలో ఉండే ఎంట్రీ సీన్ ఏం జరిగిందోనన్న ఆసక్తి రేకెత్తించినా




తర్వాత 'ఇందులో ఏం లేదు' అనే సంగతి ప్రేక్షకుడి అర్థమైపోతుంది. హీరోయిన్ గతమేంటో చెప్పే క్రమంలో తరచూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ చూపించడంతో గందరగోళం నెలకొంది. తెరపై కనిపించేది తక్కువ పాత్రలే అయినా క్లారిటీ మిస్ అయింది. ఆ ఇంట్లో ఏదో ఉందని హీరోయిన్ అనడం.. హీరో మేనేజ్ చేయడం.. అతడు చెప్పింది తప్పని తెలుసుకున్న హీరోయిన్ ఫీలవడం.. ఈ సీక్వెన్స్‌తోనే ఫస్టాఫ్ పూర్తవుతుంది. అసలే సాగదీత అనుకుంటే మధ్యలో పాటలు ఇరికించి, ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టారు. ఆ క్రమంలోనే రోమేశ్ తండ్రి, ఆయనకు కాబోయే రెండో భార్య ప్రస్తావన, లవ్- లస్ట్‌కు మధ్య తేడా ఏంటో దర్శక, రచయితలు తమదైన శైలిలో వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి హిందీ ఆడియో మాత్రమే అందుబాటులో ఉంది.హారర్ టచ్ ఉన్న కథల్లో నటించడం అవికా గోర్‌కు కొత్తేమీ కాదు. 'రాజుగారి గది 3', '1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్' వంటి సినిమాలతో థ్రిల్ పంచిన ఆమె ఇందులో నేహాగా మెప్పిస్తారు. వర్ధన్ పూరి యాక్టింగ్ ఓకే. స్క్రీన్ ప్రెజెన్స్ వీరికే ఎక్కువ. హీరో తండ్రిగా రాహుల్ దేవ్ అతిథిగా మెరిశారు. జెన్నీఫర్ పిచినటో గ్లామర్ పాత్రలో కనిపిస్తారు.

# క్రీడోదయం

# పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం




హైదరాబాద్, జూలై 27 ( ( ( (అక్షరంన్యూస్)

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్నపారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఒట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు. కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్సీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ.

# బిజెపి టౌన్ కార్యవర్గ సమావేశం లో పలు రాజకీయ తీర్మానం చేయడం జరిగింది

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

ఈరోజు జరిగిన హుస్నాబాద్ బిజెపి టౌన్ కార్యవర్గ సమావేశం లో పలు రాజకీయ తీర్మానం చేయడం జరిగింది ముందుగా పార్లమెంట్ ఎన్నికలలో 5048 ఓట్లు వేసిన ప్రజలకు పార్లమెంట్ సభ్యుల పక్షాన పట్టణ శాఖ పక్షాన శిరస్సువంచి ధన్యవాదాలు

హుస్నాబాద్ మున్సిపాలిటీ లో తీవ్రమైన వీధి కుక్కలు కోతుల బెడద తో ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురి అవుతున్నప్పటికి కుక్కల కోతుల తరలింపుకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నట్టు మున్సిపల్ అధికారులు చెపుతున్నప్పటికి ఆచరణ లో విఫలమై కోతుల కుక్కల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కావున వెంటనే సమస్య పరిష్కారం చేయాలని పట్టణ కార్యవర్గం తీర్మానించడం జరిగింది

హుస్నాబాద్ మున్సిపాలిటీ లో గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా పేద ప్రజల సొంతింటి కళ ను దశాబ్ద కాలం దూరం చేసింది సుమారు 300 ఇండ్లను పేద ప్రజలకు అందించినట్లు గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన ప్రభుత్వం దాదాపు 96 కుటుంబాలకు పట్టాలు మాత్రమే రాగా ఇల్లు మాత్రం లేదు ప్రభుత్వం మారి 8 మాసాలు గడుస్తున్న స్థానిక మంత్రి గారిని భాదితులు నేరుగా కలసి బాధలు విన్నవించుకున్నప్పటికి సమస్య పరిష్కారం కాకపోవడం విచారకరం కావున వెంటనే డబుల్ బెడ్రూం భాదితులు సమస్యలను పరిష్కరించాలని పట్టణ కార్యవర్గం డిమాండ్ చేస్తున్నదిఅర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల ను వెంటనే మంజూరు చేయాలని పట్టణ కార్యవర్గం డిమాండ్ చేస్తున్నదిహుస్నాబాద్ మున్సిపాలిటీలో మెయిన్ రోడ్డు గుండా జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులను జరపాలని పందిల్ల వరకు నాలుగు వరుసలుగా నిర్మించుటకు జాతీయ రహదారి అధికారులను సమావేశం కోరింది



పంట సాగుకు ఋణం పొందిన ప్రతి రైతుకు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ఏకకాలం లో 2 లక్షల ఋణ మాఫీ వెంటనే వర్తింపచేయాలని సమావేశం కోరింది

హుస్నాబాద్ పట్టణం లో నూతనం గా ఇల్లు నిర్మించుకుంటున్న గృహ యజమానులు ఇసుక లభించక తీవ్ర ఇబ్బందులకు గురై బ్లాక్ మార్కెట్ లో వేలాది రూపాయలు వెచ్చించి ఇసుక కొనుగోలు చేయవలసి రావడం తీవ్ర విచారకరం హుస్నాబాద్ నియోజకవర్గం లోని రామంచ ప్రభుత్వ ఇసుక రీచ్ నుండి హుస్నాబాద్ పట్టణానికి కూతవేటు దూరంలో గల కొండాపూర్ వరకు సరఫరా జరుగుతున్నప్పటికీ జిల్లా సరిహద్దు నిభందనలు పేరుతో హుస్నాబాద్ పట్టణానికి ఇసుకు సరఫరా కావడం లేదు స్థానిక మంత్రి వర్యులు హుస్నాబాద్ నియోజకవర్గం లో మిగతా ప్రాంతాలకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది

తహసీల్దార్ కార్యాలయం పట్టణానికి దూరంగా ఉండటం చేత ప్రజలు సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది కావున హుస్నాబాద్ పట్టణమునకు ప్రత్యేక రెవెన్యూ అర్బన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని పట్టణ కార్యవర్గం డిమాండ్ చేసిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జండా ఎగరవేయడమే లక్ష్యంగా సమాయత్తం కావాలని కోరడం జరిగింది

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ లో ప్రతీ కార్యకర్త తమ వార్డు లో గెలుపే లక్ష్యంగా ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని మున్సిపల్ లో జండా ఎగరవేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల రెడ్డి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ మహిళా మోర్చ అధికార ప్రతినిధి తోట స్వరూప ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు

ప్రధాన కార్యదర్శులు తగరపు లక్ష్మణ్ రాయికుంట చందు ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్ కార్యదర్శులు వడ్డేపల్లి లక్ష్మయ్య మల్లం ప్రశాంత్ కర్ణాల వెంకన్న %దీజేవీ% అధ్యక్షులు పోలోజు రాజు కోశాధికారి ఆకోజు అరుణ్ సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్ చిట్టి గోపాల్ రెడ్డి వెల్దండి సంతోష్ వరియోగుల ఆనంత స్వామి బొడిగే వెంకటేష్ రాంరెడ్డి ఎర్రవెల్లి ప్రశాంత్ నారోజు నరేష్ మొర రమేష్ బోనగిరి రాజేష్ చన్నబోయిన రవీందర్ ఆశడపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: టి ఏ కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ పడమరకోట లో గల అమరవీల స్తూపం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పట్ల అనుసరిస్తున్న కక్షపూరితమైన చర్యలు ఎండ కడుతూ కొన్ని డిమాండ్ల తో కలిగిన కరపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దాదాపు కోటి 50 లక్షల మంది అసంఘాటీత కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారు. అడ్డమీద కూలీలు పంబర్లు రాడ్ వెండర్స్, మెకానిక్, ఇటుక బట్టిలలో కార్మికులు, రంపం మిల్లు కార్మికులు, అయిలు మిల్లు కార్మికులు, అగర్బతి తయారీ కార్మికులు, చేనేత కార్మికులు పెట్రోల్ బంకు, షాపింగ్ మాల్ లో కార్మికులు,ఫ్యాక్టరీ లలో కార్మికులు, బీడీ కార్మికులు, చేతి వృతి కార్మికులు, ప్రింటర్స్ కార్మికులు, అపార్ట్మెంట్ లలో పని చేస్తున్న వచ్ మెన్ కార్మికులు,మునిసిపల్ చెత్త తీసే కార్మికులు, ఆటో డ్రైవర్స్ పరిస్థితి ఐతే ఉచిత బస్సు వలన వారి కుటుంబాలు రోడ్ మీద పడ్డాయన్నారు. కాలానికి తగ్గట్టు జోమోటో, స్విగ్గి,ఫ్లిప్ కార్డు, వంటి అన్ని రంగాలలో కార్మికులు గా పనిచేస్తున్నారని, సరైన ఉపాధి లేక కనీస వేతనాలు లేకుండా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టులలో పనిచేస్తున్న వారందరిని పర్మినెంట్ చెయ్యాలనిఆ విధానాని రద్దు చెయ్యా లన్నారు. ఇటీవల ప్రమాదాలు, సహజ మరణాలతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం అందలేదని, కార్మిక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని, 55 ఏళ్లు నిండిన కార్మికులకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని వారి పిల్లలకు స్కాలర్షిప్ సౌకర్యం కల్పించాలని వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తూ 2 లక్షలు ప్రోత్సాహాన్ని అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా లో కూడు గుడు లేక 4 సంవత్సరాలనుండి ప్రభుత్వ భూమి లో జక్కలోది లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలందరికి పక్క పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పతకం క్రింద ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వని డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా వరంగల్ జిల్లా కన్వీనర్ రామ సురేందర్ నగర్ జక్కలోద్ది గ్రామ ఉపాధ్యక్షులు గజ్జ చందు, మైదం రావన్న, డైమండు బాబు, గద్దల మహేందర్, పులిచర్ల భాస్కర్, కాంపెల్లి దాసు, దాడిపెల్లి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత దేశం కోసం పని చేయాలి:



హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల నగర శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీనీ శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల నగర కార్యదర్శి కొంపల్లి సూర్య మాట్లాడుతూ జులై 26, 1999న పాకిస్థాన్ సైన్యాన్ని తరిమికొడుతూ కార్గిల్లో భారతదేశం విజయ పతాకాన్ని ఎగురవేసిందన్నారు. శత్రుదేశంపై విజయం సాధించి నేటికి సరిగ్గా 25 ఏళ్లనీ., భారతదేశాన్ని విజయపథంలో నడిపించిన సైనికుల ధైర్యసాహసాలకు అంకితం చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని కూరగాయల మార్కెట్ నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగూరి గణేష్, సందీప్ వర్మ, ఉల్లెంగుల గణేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు..

# ఈరోజు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది



హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

నిన్న బిజెపి నాయకులు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకురాలేదు అని రాజీనామా చేయాలని వారు మాట్లాడడం జరిగినది బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నాం కేంద్ర బడ్జెట్ ఏర్పాటు చేసిన దాంట్లో తెలంగాణకు గుండు సున్నా కూడా ఈయ్యని కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ విధానం ఎలా ఉంది అని అంటే ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం తప్ప ప్రజల కోసం ఏర్పాటుచేసిన బడ్జెట్ కాదు అని కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము మాట్లాడుతున్నాం బిజెపి నాయకులు దీనికి సమాధానం చెప్పాలి మీరు కేంద్రంలో అధికారాన్ని ఎలా కాపాడుకోవాలి అని చెప్పేసి మీరు బడ్జెట్ ఏర్పాటు చేయడం జరిగినది తెలంగాణ ప్రాంత ప్రజలు బిజెపి కి 8 మంది ఎంపీలను ఇవ్వడం జరిగినది బిజెపి ప్రభుత్వాము తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించని దౌర్భాగ్య ప్రభుత్వము ఇవాల బిజెపి ప్రభుత్వం దీనికోసం బండి సంజయ్ గారు కేంద్ర మంత్రిగా ఉండి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అలాగే నిన్న మాజీ మంత్రి కేటీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు విహారయాత్ర కదా వెళ్లినట్టు వెళ్లి మీరు రెండో తారీకు ప్రభుత్వానికి డెడ్లైన్ పెట్టడం జరిగినదిమమ్మల్ని 50వేల మంది రైతులతో వచ్చి మమ్మల్ని ఈ పని చేయమంటారా అని మాట్లాడడం జరిగింది. కేటీఆర్ గారిని సూటిగా ప్రశ్నిస్తున్నాము రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానం కూడా గెలవని మీకు 50,000 మంది వస్తారా అప్పుడుమీ ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు గారు రాలేకపోయిండు దాని మీద అవగాహన లేక ఏమీ తెలవని దద్దమ్మవై అక్కడ ఉండి మాట్లాడుతున్నావు మీ తండ్రి కేసీఆర్ గారు తానే ఇంజనీరై ఆ ప్రాజెక్టు నిర్మించిన అని గొప్పలు చెప్పుకోవడం జరిగింది మీ అయ్యా చేసిన తప్పిదం వల్ల లక్ష కోట్లు ప్రజాధనం వృధా అయ్యింది మీరు చేసిన తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు ఈ ప్రాజెక్టులో నీరు గనుక ఉంటే అది ప్రాజెక్టు కు ముప్పు ఉంటుంది అని దాని కింద ఉన్న 30 40 గ్రామాలు జలదిగ్బంధంలో మునుగుతాయి అని చెప్పేసి వారు నివేదిక ఇవ్వడం జరిగింది అట్టి నివేదిక ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన వైపు ప్రజల వైపు పనిచేస్తుంది కానీ మీరు మీ సొంత స్వలాభాల కోసం మీరు డబ్బులు సంపాదించుకోవడం కోసం మాత్రమే ఆ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు అని చెప్పేసి కాంగ్రెస్ పార్టీ గా ఇవాళ టిఆర్ఎస్ పార్టీని అడుగుతున్నాం బిజెపి .బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నది ఇంకో తాప మా మంత్రుల పైన గాని మా ప్రభుత్వం పైన గాని అవాక్కులు చవాక్కులు గనుక మాట్లాడితే మీ నోరు దగ్గర పెట్టుకోవాలి అని చెప్పేసి కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం .ఇటు ప్రెస్ మీట్ కార్యక్రమానికి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు బంక చందు మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ కౌన్సిలర్ భుక్య సరోజన మాజీ పట్టణ అధ్యక్షులు ఆక్కు శ్రీనివాస్ వెన్నరాజు బూరుగు కృష్ణస్వామి పీల్లి తిరుపతి పోతుగంటి బాలయ్య సంఘ కుమార్ బికే నాయక్ గొట్టే కవిత బోనగిరి రజిత చిదురాల స్వరూప పిన్నింటి సుష్మ కుంద్ర రమాదేవి బోయిని కమలమ్మ చావుల కోటేశ్వరరావు సావుల రమేష్ తరాల మహేందర్ దూబల శీను కేశవేణి రమేష్ గడిపే బాలు కోడిము%శీ%జు మహేందర్ పబ్బ రమాదేవి తాళ్లపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

చింతకానిమండల పరిధిలోని బస్వాపురం గ్రామ సమీపంలోని మామిడి తోటలో పేకాటరాయుళ్లను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. మామిడి తోటలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడగా, మరో ముగ్గురు పారిపోయారు. రెండు సెల్ ఫోన్లు, రూ.9 వేల నగదు. ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగులేమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.





# ఉన్నత స్థాయి అధికారి హొదాలో బాధ్యతారహితంగా మాట్లాడం విచారకరం

ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలి

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)

ఉన్నత స్థాయి అధికారి హొదాలో బాధ్యతారహితంగా మాట్లాడం విచారకరం అని ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, ప్రజా గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వ్యాఖ్యలను ఖండిస్తూ మాజీ ఐఏఎస్ బాలలత ను ముషీరాబాద్ అశోక్ నగర్ లోని తన నివాసంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య, వెన్నెల కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఐఏఎస్ సర్వీసుల్లో వికలాంగులను పరిగణలోకి తీసుకోరాదంటూ స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఓ అధికారిగా ఉండి.. రాజ్యాంగ వ్యతిరేకంగా అలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కాదనే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.నేడు సమాజంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాధ్యతగల పదవిలో ఉండి ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సింది పోయి బాధ్యతను విస్మరించి తన ఇష్టానుసారంగా వ్యవహరించడం ఏంటన్నారు.

బాధ్యతగల ఉన్నతాధికారి జాగ్రత్తగా వివరించాల్సి ఉండగా దివ్యాంగులపై మాట్లాడడం ప్రజలపై ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఐఏఎస్ అధికారి స్మిత అగ్రవాల్ చేసిన వ్యాఖ్యలపై బాలలత చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు.ఎన్నో ఆటుపోట్లను కష్టనష్టాలను ఎదుర్కొని బాలలత లాంటి ఓ దివ్యాంగ మహిళ ఐఏఎస్ కాగలిగారని, తనతో పాటే ఎంతోమందిని ఐఏఎస్లుగా తయారు చేసేందుకు ఐఏఎస్ అకాడమీ ద్వారా ఎంతోకృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. బాలలత లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి దివ్యాంగులనే హేళన చేయడం సరి కాదన్నారు. ప్రపంచమే గర్వించదగ్గ ఎంతోమంది దివ్యాంగులు ఉన్నారని, అటువంటి వారిని అవమానించడం సరికాదని ఆయన హితవు పలికారు. స్మితా సబర్వాల్ తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తీవ్రస్థాయిలో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గుంటా నగేష్, నల్గొండ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మమతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ రైట్స్ కమీషన్ చైర్మన్ గా అంజయ్యగౌడ్

హైదరాబాద్, జూలై 27 ( ( (అక్షరంన్యూస్)



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బోడిగె అంజయ్యగౌడ్ ను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నల్లగొండ జిల్లా చైర్మన్ గా నియామిస్తూ ఆ కమీషన్ నేషనల్ చైర్మన్ ఎం.వీ.ఎల్.నాగేశ్వరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్లమాస శ్రీకాంత్ శనివారం హైద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్యగౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వినియోగదారులు వివిధ రకాల వస్తువుల కొనుగోలు సమయంలో ఎలాంటి అన్యాయం, ఇబ్బందులు కల్గకుండా తగిన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. వినియోగదారులు మోసపోతే కన్స్యూమర్ ప్రోటెంక్షన్ రైట్స్ యాక్ట్ వినియోగించుకోని న్యాయం పొందాలన్నారు. తన నియామకానికి సహకరించిన కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సినారె జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**- ఆహ్వాన పత్రికను అందించిన సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ సభ్యులు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూలై - 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 29న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సినారె జాతీయ సాహిత్య పునస్కార విశ్వంబర ప్రధానోత్సవ, నూతన పుస్తకం సమన్వితం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ వారు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఐఏఎస్ స్మిత సబర్వాల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- సమతా సైనిక దళ్, రైతు సంఘాల డిమాండ్**



**జ్యోతి నగర్, జూలై 27: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** దివ్యాంగుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసినందుకు సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ సమతా సైనిక దళ్, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో కృష్ణ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దమల్ల భార్గవ్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న లు హాజరై మాట్లాడారు. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు దివ్యాంగులు అనర్హులని ఆమె ఎలా అంటారని మండిపడ్డారు స్మితా సబర్వాల్ కామెంట్లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోట గురించి మాట్లాడడానికి ఆమె ఎవరు ఎంతోమంది దివ్యాంగులు సివిల్స్ కి ఎంపికై సమాజానికి సేవలందిస్తున్నారు. స్మిత సబర్వాల్ కంటే ఎక్కువ పని చేస్తున్నారని తెలిపారు. ఆమె బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు దివ్యాంగుల తరపున కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. స్మిత ట్వీట్లు దివ్యాంగుల పట్ల ఆమె చులకనభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న స్మిత చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమా? లేదా ప్రభుత్వ అభిప్రాయమా? అని ఆయన ప్రశ్నించారు. వెంటనే ముక్కు నేలకు రాసి దివ్యాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాదరవేణి మధు, బుర్రి శివరాజ్, జుమ్మడి శాంతి కుమార్, చందనగిరి కుమార్, రాజేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ ఆవోపా వారిచే పిల్లలకు నోటు బుక్కుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూలై - 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలో ని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల రామన్నపేట యందు అవోపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో కోశాధికారి అమెటి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కోశాధికారి అమెటి శ్రీనివాస్ మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చదవడం వల్ల ఉన్నత శిఖరాల అవరోదిస్తాయని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, రాజు, ఉపాధ్యాయులు సుచరిత, మధుసూదన్ రెడ్డి, సరస్వతి ఉమ, సౌజన్య, మరియు ఆవోపా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇద్దరి ప్రాణాలు బలితీసుకొన్న వివాహేతర సంబంధం.. కేసు నమోదు

**- ఎస్సై బి నరేష్**



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /జూలై 27(అక్షరం న్యూస్ ):** వివాహేతర సంబంధంతో ఉరి వేసుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మేడకు పరుశురాములు(36) అదే గ్రామానికి చెందిన మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసి కుటుంబ కలహాలతో పరశురాములు భార్య పుట్టింటికి వెళ్లి మరల రాకపోవడంతో మనస్థాపానికి గురైన పరశురాములు శుక్రవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన దండు అమృత( 41) ను కల్వకుర్తి మండలం రఘుపతి పేటకు చెందిన వ్యక్తితో వివాహం చేయగా అతని నుండి విడాకులు తీసుకున్న అమృత గౌరారం గ్రామంలోని తన తల్లి వద్దనే కొంతకాలంగా ఉంటున్నది. అమృతకు గ్రామానికి చెందిన మృతుడు పరుశరాములతో వివాహేతర సంబంధం కలిగి ఉండడంతో పరశురాములు కుటుంబంలో కలహాలతో శుక్రవారం రాత్రి పరుశరాములు ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసి అమృత శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. ఇరు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## బురదమయంగా మారిన రోడ్డు

**- పట్టించుకోని అధికారులు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 27:** చిన్నపాటి వర్షంకురిసిన రోడ్డు పై నీరు వచ్చి చేరడంతో రోడ్డు బురదమయంగా మారి నడులేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని కంచనపల్లిలోని 9,10 వార్డులోని కెమిడి వీరస్వామి ఇంటి నుండి శివాజీనగర్ కు వెళ్లే సీసీ రోడ్డు వరకు రోడ్డు పై నీరు వచ్చి చేరి చెరువులను తలపిస్తుంది. దీంతో గ్రామ ప్రజలు రోడ్డు పై నడువాలంటేనే అరచేతిలో ప్రాణం పెట్టుకొని బిక్కుబిక్కు మంటు వెల్లాల్సిన వస్తుందని పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని గతంలో ఎంపీడీఓ దృష్టికి తీసుకెల్లిన ప్రయోజనం లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రత్యేక అధికారులు పాలనలో పారిశుద్యం పడకేసిందని ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి బురదమయంగా మారిన రోడ్డుకు మరరమతులు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్లంపల్లి గ్రామంలో పొచమ్మ బోనాలు





**- పాల్గొన్న రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**

**జ్యోతి నగర్ జూలై 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో శనివారం జరిగిన పొచమ్మ బోనాలు కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామస్తులంతా పొచమ్మ బోనాలని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్ల మధ్య ముందుకు సాగారు. అమ్మవారికి బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి బోనం సమర్పించి మొక్కు తీర్చికోవడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఊరంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఈ సంధర్భంగా అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన కందుల సంధ్యారాణి పోచం గార్లని కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల అధ్యక్షులు బాణాల స్వామి,శాఖపురం కుమార్,మేడారం నర్సయ్య,గుమ్ముల వెంకట నర్సయ్య,నవీన్,కొప్పుల శ్రీనివాస్,వేనుమాల రాంబాబు,సుధాకర్,శేఖర్,రాజు,గుమ్ముల శేఖర్,లక్ష్మన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ చెకప్‌లు రద్దు..!

**- 2023 అగ్రిమెంటు అమలుకై భారీ వర్షంలో బ్లాక్**
**- బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించిన ఏఐటియూసీ..!**
**- మెడికల్ చెకప్పుల రద్దుకై ఎన్టిపిసి యాజమాన్యానికి ఏఐటీయూసీ కడారి సునీల్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ హెచ్చరిక..?**




**జ్యోతి నగర్ జూలై 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకప్ లు వెంటనే రద్దుచేసి 2023 ఆగస్టులో కార్మికుల డిమాండ్స్ అగ్రిమెంటు ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఎన్ టి పి సి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం ఉదయం లేబర్ 2గేట్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికడారి సునీల్ హాజరై మాట్లాడుతూ ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్షత చూపిస్తుందని కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ చెకప్ లు నిర్వహించే యాజమాన్యం అధికారులకు హెచ్ఆర్ డిపార్ట్మెంట్కు మెడికల్ చెకప్ లు ఎందుకు పెట్టడం లేదని సూటిగా ప్రశ్నించారు. మెడికల్ చెకప్ భయభ్రాంతులకు గురవుతున్న కాంట్రాక్టు కార్మికులు పిట్టల్లా రాలి పోతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల మరణాలు ఎన్టిపిసి యాజమాన్యం చేస్తున్న హత్య లే అని ఆరోపించారు. 2023 ఆగస్టులో అలవెన్స్ పై అగ్రిమెంటు అయితే ఇంతవరకు ఒక వెయ్యి 1020 అమలుకు నోచుకోలేదని అన్నారు. 2023 ఆగస్టులో ఒప్పందం అగ్రిమెంట్ అయితే ఇంతవరకు అగ్రిమెంటు అమలు చేయకపోవడానికి కారణాలు ఏమిటి అని సూటిగా ప్రశ్నించారు. డిపెండెంట్ కింద జాబులు ఎక్కిన కార్మికులకు ఫుల్ అలవెన్స్ ఇవ్వటం లేదని. ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు,ప్రమోషన్ పాలసీ అమలు కాని కార్మికులకు సర్వీస్ వెయిటేజ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎస్పీ లో డీ.జీ.ఎం. కార్మికులతో వెట్టిచాకిరి చేయించడం వెంటనే బంధు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ చెకప్ లు రద్దుచేసి 2023 ఆగస్టు ఒప్పందాన్ని వెంటనే అమలు చేయక పోతే భవిష్యత్తు ఉద్యమాలు ఉధృతం అవుతాయని దానికిపూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి క్యాజువల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మహాదేవుని శంకర్. నాయకులు నారాయణ, రాంబాబు,మదర్, సుబ్బరాజు,చంద్రయ్య, శాంతయ్య, పి శంకర్, శ్రీనివాస్,కనకయ్య,సత్యం,ఈ మల్లేష్, పోశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి పార్ధీవదేహాన్ని చూసి కన్నీరుగా విలపించిన మంత్రి తుమ్మల

**- అసెంబ్లీ నుండి హుటాహుటీనా తరలివచ్చిన మంత్రి తుమ్మల..**
**- జక్కంపూడి కృష్ణమూర్తికి నివాళులు అర్పించేందుకు, జక్కంపూడి కుమారులకు జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రాంబాబు కు ధైర్యంగా ఉండాలని చెప్పారు, మంత్రి తుమ్మల**
**- భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు..**





**ఖమ్మం/తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్):** విగతజీవిగా ఉన్న తన ఆప్తమిత్రుడి పార్థీవాదేహాన్ని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇదే చివరి చూపు అని, ఇక చూసే అవకాశం లేనందునా మంత్రి కళ్ల వెంట నీళు ,, ఆగలేదు. తన మిత్రుడిని కోల్పోయానని విషయం తెలుసుకున్న మంత్రి అసెంబ్లీ సమావేశాలు నదుస్తున్నప్పటికీ స్నేహం కోసం హుటాహుటినా హైదరాబాదు నుండి తరలివచ్చారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లజాలవారుజాముస తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ హుటాహుటిన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంత్రి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులకు భుజం తట్టి ధైర్యం కల్పించారు. అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి అంతిమయాత్రలో మంత్రి , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కొండ బాల కోటేశ్వరావు మెచ్చ నాగేశ్వరావు, తాటి వెంకటేశ్వర్లు, బాలసాని లక్ష్మీనారాయణ, సామినేని రామ అప్పారావు, కోమినేని ప్రభాకర్ ,బుద్ధిసాగర్, దుండేటి వీరారెడ్డి,శరత్ బాబు, శ్రీనివాసరావు, దిరిశాల నరసింహారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, కాపా సుధాకర్, మారళ్ళ లక్ష్మణరావు, శీను, గణేశుల రవి, నాగన్న ,అప్పలరాజు, రాయల రాము, అడపా అనిల్, దిరిశాల సత్యనారాయణ, వెంకన్న, నరసయ్య, వెంకట్రామయ్య, పొన్నం కిష్టయ్య, వల్ల రాజు, మారెళ్ళ మల్లికార్జునరావు, కేతినేని నరేష్, కూచిపూడి వెంకటేశ్వర్లు, రావూరి రవిప్రసాద్,అలీ బాబు, రాందాసు, కటిక కిరణ్ కుమార్,కోటయ్య , ప్రభాకర్, నాగులు, బుచ్చాలు, బాబు శీను, భూషణం, శీను, రమేష్, నరసింహారావు, కుటుంబరావు, నరసరావు, శరత్ బాబు, నల్లమోతు నరసరావు కిషోర్ రమణ పుల్లయ్య, లాజరు, శీను, దానికి సాయి మూసాఖాన్ అక్బర్ మేర మస్తాన్ సలీం సతీష్,వేముల గోవిందు జక్కంపూడి రమేష్, సతీషు, రామాంజనేయులు, పాల్గొన్నారు.

కృష్ణమూర్తి మృతదేహాన్ని చూసేందుకు తల్లాడ మండలంతో పాటు జిల్లా నుండి వివిధ ప్రాంతాల నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుండి ఆయన అభిమానులు కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.





# కల్లుగీత కార్మికులకు ముసురు దెబ్బ

**ఓదెల/ పెద్దపల్లి జూలై 27(అక్షరం న్యూస్) :** ఓదెల మండలంలోని పలు గ్రామాల కల్లుగీత కార్మికులకు గత ఎనిమిది తొమ్మిది రోజుల నుండి ముసురు పడుతున్న తరుణంలో గీతా కార్మికులకు ఉపాధి కోల్పోయారు గీతా కార్మికులకు ముసురుదెబ్బ తగలడంతో కార్మికులు విలవిలలాడుతున్నారు. గీతకార్మి కులపై ప్రకృతి పగబట్టి నట్టుంది. మారిన వా తావరణంతో ఈసారి సీజన్ మొదట్లోనే పెద్ద దెబ్బ తగిలింది. కురు స్తున్న వర్షాల కారణం గా 7 8 రోజులుగా మబ్బులు కమ్మేశాయి ముసుర కూడిన వర్షం. రుస్తున్నాయి. ముసు రుకు తాళు ,, మెర వేయ డం సాధ్యం కావట్లేదు. చల్లబడిన వాతావరణం, మబ్బుల కారణంగా గెలల్లో మచ్చులు ఏర్పడి ఎండిపోతున్నాయి. కాగా సీజన్ దగ్గర పడటంతో గీత కార్మికులు ఇరవై రోజులు మెర వేస్తూ వచ్చారుఒక్క ముసురుతో వారి శ్రమంతా తుడిచి పెట్టుకుపోయింది. ఏటా ఏదో ఒక రూపంలో తమకు ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏండ్లుగా తమ సమస్యలను పెండింగ్ పెట్టిందని, కొత్తగా ఏర్పాటైన



కాంగ్రెస్ ప్రభుత్వమైనా న్యాయం చేయాలని ్ ముసురుతో కోలుకోలేని దెబ్బ ్ ఏళ్ల తరబడి పెండింగ్లోనే గీత కార్మికుల సమస్యలు ్ కొత్త ప్రభుత్వమైన డిమాండ్లను నెర వేర్చాలి కోరుతున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఏడాది పొడవునా తాటి, కల్లు పారుతుంది. గాలి వీచే విధానాన్ని బట్టి ఒక్కో తాటిచెట్టు రోజుకు రెండు నుంచి ఐదు లీటర్లకుపైగానే కల్లు పోస్తుంది. ఆకాశంలో మబ్బులు పట్టినా, గాలి వీచే దిశ మారినా గెలల్లో మచ్చులు ఏర్పడి ఎండిపోతాయి. కల్లు దిగుబడి తగ్గిపోతుంది. అందుకే పల్లెల్లో 'గాలితీరుగౌడు' అనే నానుడి వినిపిస్తుంటుంది. బాటిల్ కల్లు కూడా కష్టమే రాపర్తి సాగర్ గౌడ్ మబ్బులకు ముసురుకు తాటి చెట్లు ఎక్కకపోవడంతో కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉంది అంతకుముందు. డైలీ నాలుగు చెట్లు ఎక్కితే కుటుంబం గడిచేది ఇప్పుడు ఈ ముసురుతో ఒక్క బాటిల్ కల్లు కూడా రావడం లేదు. వచ్చిన కొద్దిపాటి కల్లు రుచి ఉండడం లేదు. సరైన వాతావరణం లేక తాళ్లు దెబ్బ తింటున్నయ్. పూట గడవక ఇబ్బంది పడాల్సి వస్తోంది. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలి. కోరుతున్నారు.

## పతే షాపూర్ లో మద్యనిషేదం అమలు చేయాలని తీర్మాణం



**జనగామ జిల్లా/రమునాథపల్లి/( అక్షరం న్యూస్), జూలై 27:** గ్రామస్థులంతా ఏకమయ్యారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టుషాపులతో యువత మద్యానికి బానిసలుగా మారి ఇంగారు భవిష్యత్తును అందకారం చేసుకుంటున్నారని భావించిన గ్రామస్థులు. గ్రామంలో శనివారం జరిగిన గ్రామసభలో మధ్యనిషేదం అమలు చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మాణించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాకి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మహిళలు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి గ్రామంలో మధ్యనిషేదం అవ లు చేయాలని, ఎవరైనా అమ్మితే 5వేల జరిమాన వేయాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. బెల్టుషాపు నిర్వహకులను ఆగస్టు 1వ తేదీ నుంచి గ్రామంలో మధ్యం విక్రయించవద్దని సూచించారు. గ్రామసభలో మధ్యనిషేదం అమలుకు తీర్మాణం చేయడంతో మహిళ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, మహేందర్, నాగరాజు , యాకుబ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఏవైనా త్వరితగతిన పూర్తి చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 27 అక్షరం న్యూస్ :** సామాజిక ఆర్థిక సర్వే నివేదికలైన వేల్గల్ పహాడ్ అటవీ భూముల పై, మీ సేవ ద్వారా జారి చేయు దృవీకరణ పత్రాలు అయినా ఇతర ఏవైనా సమస్యలైనా త్వరగా పూర్తి చేయాలని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలములో ఉన్న జాతీయ రహదారులు, ధరణి సమస్యలు, సింగరేణి విస్తరణలో బాగంగా పెద్దంపేట గ్రామం లో సేకరిస్తున గృహాలలో సామాజిక ఆర్థిక సర్వే నివేదికలు, వేల్గల్ పహాడ్ అటవీ భూముల పై, మీ సేవ ద్వారా జారి చేయు దృవీకరణ పత్రాలు మరియు ఇతర సమస్యల పై సమావేశం నిర్వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంచందర్ రావు , నాయబ్ తహశీల్దార్ మానస, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**రామగిరి ( పెద్దపెల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:** మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూమండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, సింగరేణి విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామంలో సేకరిస్తున్న సామాజిక ఆర్థిక సర్వే నివేదికల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. వేల్గల్ పహాడ్ అటవీ భూములు సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారుమీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగిరి మండల తహసిల్దార్ రాం చందర్ రావు, నాయబ్ తహసిల్దార్ మానస, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత ఐలు లక్ష్మి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేత



**ఓదెల/ పెద్దపల్లి జులై 27(అక్షరం న్యూస్):** ఓదెల గ్రామానికి చెందిన ఐలు లక్ష్మి ఇటీవల పరిస్థితి అంతగా 11వ రోజు సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి మృతి చెందిన దుఃఖంలో ఉండి కూడా నేత్రాలను దానం చేయాలని ఒక గొప్ప ఆలోచన వచ్చినందుకు కుటుంబ సభ్యులు నేత్రదాత కుమారులు శ్రీనివాస్ రాజేశ్వరి స్వామి గీత కుమార్తెలు అల్లుళ్ళు శాంతా చంద్రయ్య శ్యామల రవీందర్ లావణ్య లకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు ఒకరి నేత్రాలతో ఇద్దరి అందులకు సూపును ప్రసాదించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ కొండ్ర వేణు జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి క్యాతం మల్లేశం గోపతి తిరుపతి నాగపురి రవి అప్పని తిరుపతి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీ వీధి దీపాలు లేక ఇబ్బందులు

**- పట్టించుకోని ఎంపిడివో**

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 27(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో ప్రధాన రోడ్లకిరువైపులా సైడ్ డ్రైనేజీ వీధి దీపాలు లేక పోవడంతో వర్షంపునీరు రోడ్డు పై నిలువ ఉండడంతో వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బంది కారంగా మారిందని నేత కాని కుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుర్గం మురళి నేత అన్నారు గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ వీధి దీపాలు రోడ్డు ఇరువైపుల షాపుల ముందు సైడ్ డ్రైనేజీ వీధి దీపాలు లేక పోవడంతో వర్షం పడితే చీకటి లో రోడ్ల పై చిన్న పిల్లలు బురదలో పడుతున్నారు వర్ష పు నీటి నిల్వతో దోమలు ఈగలు వాలి దుర్వాసన వస్తుందన్నారు దీంతో రోగాలబారిన పడేప్రమాదం ఉందని సంబంధిత అధికారులు ప్రధాన రోడ్డు రెండు వైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం వీధి దీపాలు చేపట్టాలని వ్యాపారులు ప్రజలు కోరారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం





**మద్నూర్ / జులై 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం తో వారికి తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానం చేశారు.శనివారం రోజున బదిలీపై వెళ్లిన వారికి మండల పరిషద్ పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, హెడ్ మాస్టర్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులు జ్యోతి వాగ్మారె, ఉమారాణి, శైలజ, దేవిదాస్ కు పాఠశాలలో శాలువా తో సన్మానం చేసి వారికి వీడ్కోలు పలుకడం జరిగింది. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయలు పాఠశాల విద్యార్థులకు ఒక్కరికి మూడు మూడు కాపీలు, ఒక్కొక్క పెన్నులు విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయురాలు జ్యోతి పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు పెన్నులు బహుమతులు అందజేసి అభినందించడం జరిగింది. మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల యొక్క సేవాలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి లో ఈ ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక జ్ఞానం అందించి విద్యా బుద్ధులు నేర్పించడం జరిగిందని తెలిపారు.

బదిలీపై వెళ్లిన పి. ఆర్టీ. యు. మండల మహిళా అధ్యక్షయురాలు జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు స్థాన చలనం ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు బదిలి వెళ్లడం సహజం అని తెలిపారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య పుస్తక జ్ఞానం అందించి విద్యార్థులకు భవిష్యత్తు పునాది వేయడం జరుగుతుందని తెలిపారు.

ఉపాధ్యాయులు పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులు క్రమ శిక్షణ, ఇష్టం తో పాఠాలను వినాలని కోరారు. బేసిక్ విద్యా తో పాటు పాఠ్యంశాలను బోదించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రవేటు కంటే దిటుగా పాఠాలు చెప్పి విద్యార్థులకు ప్రయోజకులు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద ఉపాధ్యాయులు చెప్పిన హెూమ్ వర్కు సకాలంలో పూర్తి చేయాలనీ కోరారు. నలుగురు ఉపాధ్యాయులను మండల పరిషద్ పాఠశాల విద్యార్థులు వీడ్కోలు చెప్పడం జరిగింది.

# ఎన్సీఆర్సీ తెలంగాణ డిప్యూటీ చైర్మన్‌గా డాక్టర్ భాస్కర్ పవార్

**జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 27 :** హైదరాబాద్ పట్టణంలోని తెలంగాణ సరస్వతి పరిషత్ వేదికగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్(ఎన్సీఆర్సీ) ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డెలిగేట్స్ తో గ్రీట్ అండ్ మీట్. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గ్రేట్ సమ్మిట్, కన్స్యూమర్ అవేర్నెస్ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ పవార్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తున్నటువంటి పలు సామాజిక సేవ కార్యక్రమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు, మల్టి వరల్డ్ రికార్డుగా పేరొందిన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పలు సేవ కార్యక్రమాలు సేవలందిస్తున్న డాక్టర్ భాస్కర్ పవార్ కు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ గా ప్రకటించింది. ఈసందర్భంగా డాక్టర్ భాస్కర్ పవార్ మాట్లాడుతూ వినియోగదారులకు సేవలు అందించాలని ఉద్దేశంతో వినియోగదారులకు చట్టపరంగా ఉన్న హక్కుల పట్ల అవగాహన లేక అనేక మంది నష్టపోతున్నారు. కాలం మారుతున్నా కొద్ది డిజిటల్ లావాదేవీలు ఆన్లైన్ ట్రాన్సజాక్షన్స్, టెలీమార్కెటింగ్ మరియు ఆన్లైన్ వస్తువులు రకరకాల విక్రయలు ప్రపంచమంతటా జరుగుతుంది. దీని ద్వారా ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు, నాణ్యత లేని వస్తువులు కానీ మరేదైనా కానీ ఇలా అనేక మంది వినియోగదారులకు చట్టపరంగా ఉన్న హక్కుల పట్ల అవగాహన లేక, తెలియకా నష్టపోతున్నారు. అటువంటి వారి పక్షాన ఉంది పోరాడి న్యాయం చేకూరేలా విధంగా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం మొట్టమొదటగా భారతదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈఅవకాశం కల్పించిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమస శ్రీకాంత్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, హెడ్ ఆఫ్ ది తెలంగాణ స్టేట్ ఫుడ్ లేబరటరీ ఎంవిఎల్ నాగేశ్వరావు, ఎన్సీ ఆర్సీ నేషనల్ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్, విజయ్ కుమార్, రిటైర్డ్ ఫుడ్ కంట్రోలర్ అఫ్ తెలంగాణ రాష్ట్ర డి. ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ యునైటెడ్ హెరిటేజ్, ఆర్ట్స్, కల్చర్ ఆర్గనైజేషన్ మలేషియా, నల్ల రాధాకృష్ణ, నేషనల్ ప్రెసిడెంట్ బహుజన సాహిత్య అకాడమీ, ఇమ్మడి ధర్మారెడ్డి, సెక్రటరీ, డాక్టర్ కుడికల్ భాస్కర్ రావు, వరాహి ఫౌండేషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




# సత్వర న్యాయం కోసం న్యాయవాదులు కృషి చేయాలి

**- చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి....**
**- ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి : వసంత్ పాటిల్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.27/అక్షరం న్యూస్:** న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేయాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఐఎంఏ హాల్ నందు సీనియర్ న్యాయవాది వై. ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్ ) జిల్లాస్థాయి స్టడీ సర్కిల్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకీ మారుతున్నాయని, హైకోర్టు ,సుప్రీంకోర్టులో తీర్పులు కూడా చాలా వస్తున్నాయని కనుక న్యాయవాదులు చట్టాలతోపాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్వర న్యాయంకోసం న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. మూడవ అదనపు మెజిస్ట్రేట్ శివానాయక్ మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్న చట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యా సాగర్ రెడ్డి , కెవికె గుప్తా లు మాట్లాడుతూ నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికే చాలా సమయం పడుతుందని, ఈ కొత్త చట్టాలు తీసుకురావటం కారణంగా న్యాయవాదులు, పోలీస్ అధికారులు కొంత గందరగోళానికి గురై ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజ ద్రోహం లాంటి కేసులను 120 బి సెక్షన్లను కూడా వివిధ పార్టీలు వ్యతిరేకించాయని ,ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహంగా పేరు మార్చి , శిక్షణ రెట్టింపు చేయడాన్ని ప్రజానీకం వ్యతిరేకిస్తుందన్నారు. 498 బి సెక్షన్ కింద భార్యాభర్తలు ఆవేశంలో కేసులు పెట్టుకున్నప్పుడు రాజీ పడే అవకాశం లేకపోవడం కారణంగా కుటుంబ వ్యవస్థ నాశనమై దేశమునుగడకు నష్టమన్నారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోట్ల మాధవరావు, బొమ్మగాని ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని సభలో ఉండనీయకుండా , న్యాయ కోవిదులను, న్యాయాధిపతులను, ప్రజలను సంప్రదించకుండా చట్టాలను మార్చటం సరి కాదన్నారు. అప్రాజస్వామికంగా వచ్చిన ఈ చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా




జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో 70 శాతం మంది ప్రజలకు చట్టాల మీద అవగాహన లేదన్నారు. విజ్ఞానవంతులైన వారికే చట్టాల మీద అవగాహన ఉండదన్నప్పుడు సాధారణ ప్రజలకు ఏ విధంగా అవగాహన ఉంటుందో చట్టాలు తెచ్చిన వారికే తెలియాలన్నారు. ఇప్పటికే భారత దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని ఈ నూతన చట్టాలు తీసుకువస్తే న్యాయం ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. బిజెపి ఏ చట్టాలను తీసుకొచ్చిన అవి వివాదాస్పదమ వుతున్నాయని, ప్రజలకు వ్యతిరేకమైన చుట్టాలను తీసుకురావడానికి బిజెపి కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుందన్నారు. సెక్యులర్ భావాలను రూపుమాపటానికి ఆర్ఎస్ఎస్ మతఛాందస భావాలను ప్రజల మీద రుద్దడానికి చట్టాలను తెస్తున్నారని ఆయన విమర్శించారు. ధనికులకు, టెక్నాలజీని మైంటైన్ చేయగలిగే వారికి నూతన క్రిమినల్ చట్టాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా చట్టాలను అవగాహన కల్పించి అమలు చేయటానికి సాహసించాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మేము చట్టాలకు, శిక్షలకు వ్యతిరేకం కాదని, తప్పు చేసినవారికి శిక్ష పడాల్సిందేనని, కానీ అప్రజా సమీకంగా అమాయకులను శిక్షించడానికి మాత్రం వ్యతిరేకం అన్నారు. ప్రజలకు అనుకూలమైన చట్టాలు తెస్తే వ్యతిరేకత రాదని , ప్రజలకు అవగాహన వచ్చేవరకు ఈ చట్టాలను రద్దుచేసి మరలా ప్రజా ఆమోదంతో ప్రజా అనుకూల కొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, జూనియర్ సివిల్ జడ్జ్ రామారావు , రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయి శ్రీ, పీపీలు ఆర్ విజయ్ కుమార్, నాగిరెడ్డి , పోసాని రాధాకృష్ణమూర్తి , బారు అసోసియేషన్ అధ్యక్షులు లక్కీ నేని సత్యనారాయణ , ఐఏఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాగం మాధవరావు, సుంకర సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, రాష్ట్ర నాయకులు కె శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెమ్మసాని పట్టాభి, ఉప్పుశెట్టి సునీల్ , ఎండి కాసిం, ఎంఏ రజాక్, ఎం వెంకన్న , టి మల్లేశ్వరరావు, ఆర్ రామారావు , ఐలు నాయకులు శివరామ ప్రసాద్, పి కిషన్రావు, కే పురుషోత్తం, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, బార్ కోశాధికారి అరకాల కరుణాకర్, న్యాయవాద పరిషత్ నాయకులు పి. విటల్, న్యాయవాదులు రామ్మోహన్ , పి అమర్ చంద్ , తరుణి, సత్యనారాయణ, షేక్ ఇమావాలి, నల్లమల ప్రతిభ, జీకే అన్నపూర్ణ, జి సునంద, భానుప్రియ, మనోరమా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైన వరి నాటు వేసి నిరసన...

**ఓదెల/ పెద్దపల్లి జులై 27(అక్షరం న్యూస్):** గత ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓదెల మండలం గూడెం గ్రామంలో వ్యవసాయ భూములకు వెళ్లే దార్లు మొత్తం బురదమయమయ్యాయి బురదలో నాటు వేసి నిరసన తెలిపిన గ్రామం లోని టిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఐదు లక్షలు మరమ్మత్తుల కోసం మంజూరు చేయించగా దానికి గ్రామంలోని నాయకులు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేయడం జరిగింది. ఐదు లక్షల రూపాయలతో రోడ్డు పూర్తి పూర్తిచేసిన కూడా. ఇప్పుడు ఆ రోడ్లపై కనీసం బైకు వెళ్లే పరిస్థితి లేదు. పూర్తిగా బురదమయం కావడంతో జారిపడి కొందరికి గాయాలు కూడా అయ్యాయి. ఈ పనిని



నిరసిస్తూ గూడెం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన తెలుపడం జరిగిందని అన్నారు గతంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఉన్నప్పుడు విజయ రమణారావు తన వాహనం ద్వారా ఈ రోడ్డు చివరిదాకా వచ్చి అక్కడ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఇప్పుడు కూడా ఈ రోడ్డును సందర్శించి తన వాహనం ద్వారా చివరి వరకు వెళ్లి చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, మాజీ గ్రామ సర్పంచ్ ఉప్పు మల్ల చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రేగుల సంపత్, కుల కాని సతీష్, తిప్పారపు రాజేందర్, రఘుపతి, బెదిగం ముని, బుడిగె కుమారస్వామి, ఇటికాల ప్రవీణ్, కటుకూరి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609